بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్
ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్
Weekly BADAR Qadian

సంపుటి: 7
సంచిక : 29
వార్షిక చందా 600/-రూ॥

www.akhbarbadrqadian.in

21 జులై 2022 క్రీ, శ. 21 జుల్ హజ్ 1443 హి,ఖ. 21 వఫా 1401 హి, శ.

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَاِذَا جَآءَکَ الَّذِیۡنَ یُؤۡمِنُوۡنَ بِاٰیٰتِنَا فَقُلۡ سَلٰمٌ عَلَیۡکُمۡ کَتَبَ رَبُّکُمۡ عَلٰی نَفۡسِہِ الرَّحۡمَۃَ ۙ اَنَّہٗ مَنۡ عَمِلَ مِنۡکُمۡ سُوۡٓءًۢا بِجَہَالَۃٍ ثُمَّ تَابَ مِنۡۢ بَعۡدِہٖ وَاَصۡلَحَ ۙ فَاَنَّہٗ غَفُوۡرٌ رَّحِیۡمٌ

**అనువాదం:** మా సూక్తులను విశ్వసించు వారు నీ వద్దకు వచ్చినప్పుడు నీవు (వారితో) ఇట్లనుచుండుము. " మీకు శాంతి కల్గుగాకా!. ( మీ కొరకు ) మీ ప్రభువు అనుగ్రహమును తమ కర్తవ్యముగా చేసుకొనెను. (అనగా) మీలో నుండి ఎవడేని మూఢత్వంతో దుష్కార్య మొనర్చిన తరువాత పశ్చత్తాప పడి సరి దిద్దుకొనినచో అతడు (అనగా అల్లాహ్) నిశ్చయముగా క్షమాగుణ ప్రపూర్ణుడనియు, పరుమ కారుణ్యమూర్తియనియు గుర్తుంచు కొనుము. **(అల్ అన్ఆమ్: 55).**

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

**శ్రద్ధగా వినండి!. ఇన్నమా యతఖబ్బలుల్లాహు మినల్ ముత్తఖీన అనగా అల్లాహ్ తాలా నిష్టాపరుల దుఆలనే స్వీకరిస్తాడు. కావున నిష్టాపరులు కాని వారి దుఆలు, స్వీకరించబడుటకు కావలసిన నిబంధనల రహితముగా ఉంటాయి.**

**హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఉపదేశములు:-**

మేము చాలా దుఆలు చేశాము కాని వాటికి ఎలాంటి ప్రతిఫలము వెలువడలేదు అని చాలా మంది చెప్పుకొనుచుండగా నేను విన్నాను. ఈ కారణం వలనే వారు నాస్తికులుగా కూడ మారిపోతుంటారు. వాస్తవమేమనగా, ప్రతి పని కోసం కొన్ని నిబంధనలు, విధానాలు ఉంటాయి. అలాగే దుఆ కొరకు కూడ కొన్ని నిబంధనలు, విధానాలు ఉన్నాయి. మా దుఆలు స్వీకరించబడ లేదు అని చెప్పుకునేవారు దుఆలు స్వీకరించ బడుటకు తప్పని సరి అయినా ఆయా నిబంధనలను, విధానాలను సరిగా పాటించరు.

అల్లాహ్ తాలా మన ముందు ఒక అసాధారణమైన, అమూల్యమైన ఖజానాను ప్రవేశపెట్టినప్పుడు మనలో ప్రతి ఒక్కరు దానిని పొందగలరు, సాధించగలరు. ఎందుకనగా మనం అల్లాహ్ తాలా సర్వశక్తి మంతుడు, సర్వాధికారుడని విశ్వసించిన తరువాత మరల అతడు మన ముందు ప్రవేశపెట్టినది, మనకు చూపించినది కేవలం ఒక మోసం, ఒక కపటం అని నిర్ధారించడం ఏమాత్రం సమంజసం కాదు. ఇలాంటి ఆలోచనలు కూడ మానవున్ని నాశనం చేస్తాయి. కావున అలా కాదు. ఒక విధముగా చెప్పదలచినచో ప్రతి ఒక్కరు ఆ ఖజానాను పొందగలరు. అల్లాహ్ తాలా సన్నిధిలో ఎలాంటి లోటు లేదు. అతడు ప్రతి ఒక్కరికి ఈ ఖజానాను ఇవ్వగలడు. అలా ఇచ్చినా కూడ అతనికి ఎలాంటి లోటు ఏర్పడదు.

వాస్తవానికి చూసుకున్నచో అతడు మనకు ప్రవక్తృత్వ మహాత్యముల స్థాయిని కూడ అనుగ్రహించుటకు సిద్ధముగా ఉన్నాడు. కాని అందుకు మనం కూడ కృషి చేయవలసి ఉంటుంది. కావున గుర్తుంచుకోవలసిన విషయమేమనగా దుఆలు స్వీకరించబడవు అనే ఆలోచనలు కేవలం షైతాన్ ప్రభావం వలన, మోసపూరిత తత్వం వలనే కల్గుతాయి. వాస్తవమేమనగా, ఆ దుఆలు, స్వీకరించబడుటకు కావలసిన విధాన మరియు సాంప్రదాయరహిత పద్దతిలో ఉంటాయి. అందుకే ఆయా దుఆల కోసం ఆకాశ ద్వారాలు తెరుచుకోవు. ఖుర్ఆన్ షరీఫ్ ఏమి చెబుతుందో శ్రద్ధగా వినండి!. ఇన్నమా యతఖబ్బలుల్లాహు మినల్ ముత్తఖీన (అల్ మాయిదాహ్:28) అనగా అల్లాహ్ తాలా నిష్టాపరుల దుఆలనే స్వీకరిస్తాడు. కావున నిష్టాపరులు కాని వారి దుఆలు, స్వీకరించబడుటకు కావలసిన నిబంధనల రహితముగా ఉంటాయి. ఆ ! అల్లాహ్ తాలా యొక్క కరుణామయం, సంరక్షక గుణాలు ఆయా ప్రజలను కాపాడు పనులలో కేంద్రీకృతమై ఉంటాయి. (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 377, ప్రచురణ 2018, ఖాదియాన్)

**చీమలలో ఒక గొప్ప వ్యవస్థ ఉన్నదని, అదే విధముగా తేనటీగలలో కూడ ఒక గొప్ప వ్యవస్థ ఉన్నది. మానవ వ్యవస్థల కంటే వాటి వ్యవస్థలే చాలా గొప్పగా ఉన్నాయని కొంత మంది మేథవులు తెల్పుతుంటారు.**

సయ్యదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్హు అన్నహల్ అధ్యాయపు 69వ సూక్తి **వ అవ్హా రబ్బుక ఇల న్నహలి అనిత్తఖిజీ మినల్ జిబాలి బుయూతన్ వ్వమిన ష్షజరి వ మిమ్మా యఅరిషూన్** ను విశ్లేషిస్తూ ఇలా తెలిపారు:

పశుపక్షాదుల పరిశోధనలో తేనటీగ మరియు చీమలకు చెందిన పరిశోధనలు చాలా విశృత స్థాయిలో జరిగాయి. చీమలలో ఒక గొప్ప వ్యవస్థ ఉన్నదని ఈ పరిశోధనలు నిరూపించాయి. చీమలు చేతులతో మాట్లాడుకుంటాయి. మానవుల వలే వాటి శవాలను కాపాడుకుంటాయి. ధాన్యపు బంధాగారాలను నిల్వచేసు కుంటాయి. చలి మరియు వేసవి కాలపు గృహాలను వేరు వేరుగా నిర్మించుకుంటాయి. కాపాల దారుడిగా భంటును నియమించు కుంటాయి. ఒక రకమైన కీటకం నుండి ఒక క్రొత్త పదార్థం వెలువడుతుంది. ఆ పదార్థం చీమలకు పాల వలే పనికి వస్తుంది. కావున ఆ కీటకాలను ఇవి ఏకం చేసి తమ ఇళ్ళలో పెట్టు కుంటాయి. వాటి తిండికి తగిన ఏర్పాట్లను చేస్తాయి. చీమల ధాన్యపు నిలువలు తగ్గుచున్న వేళలో ముందుగా ఆ కీటకాలను తిండి పెట్టి ఆ తరువాత ఈ చీమలు తింటాయి. ఈ విషయం కూడ అనుభవంతో తెలిసింది. చీమలు కూడ ఘర్షించుకుంటాయి, ఆపై సంధి కుదుర్చుకుంటాయి. మొత్తానికి వీటిలో ఒక పెద్ద వ్యవస్థయే ఉన్నది. ఇవన్నియు ఒక గోప్యమైన సందేశం ద్వారా పని చేస్తుంటాయి.

అదే విధముగా తేనటీగలలో కూడ ఒక గొప్ప వ్యవస్థ ఉన్నది. మానవ వ్యవస్థల కంటే వాటి వ్యవస్థలే చాలా గొప్పగా ఉన్నాయని కొంత మంది మేథవులు తెల్పుతుంటారు. కొన్ని విషయాలలో మానవ భావనల కంటే తేనటీగల భావనలే ఎక్కువ ఉంటాయి. వాటి ప్రతి తేనతొట్టిలో ఒక రాణి ఉంటుంది. మిగిలిన తేనటీగలన్నియు దానినే అనుసరిస్తాయి. వాటి వంశాలు కూడ వేరు వేరుగా ఉంటాయి. మానవుల వలే అవి కూడ అన్ని కలిసి ఉండవు. క్రొత్త రాణి జన్మించినప్పుడు పాత తేనటీగలన్నియు కలిసి దానిని చంపడానికి ప్రయత్నిస్తాయి. కాని క్రొత్తగా జన్మించిన ఇతర తేనటీగలన్నియు కలిసి కట్టుగా ఆ క్రొత్త రాణిని కాపాడుతుంటాయి. ఆ రాణి పెద్దది అయిన తరువాత ఇతర నూతన తేనటీగలతో కలిసి వేరుగా మరొక తేనతొట్టెను కట్టుకుంటాయి. ఈ క్రొత్త రాణి పోరాటం చేసి గత తేనటీగలన్నింటిని మొదటి తొట్టె నుండి వెళ్ళగొట్టుతాయి లేదా అవే ఓడిపోయి వేరొక చోటుకు వెళ్ళి ఒక క్రొత్త తొట్టెను కట్టుకుంటాయి. వాటి వ్యవస్థకు చెందిన ఇంకా చాలా వివరాలు ఉన్నాయి. వాటిని గూర్చి తెలుసుకున్నచో చాలా ఆశ్చర్యమేస్తుంది. అల్లాహ్ తాలా తేనటీగల ప్రస్తావనను ఎందుకు ఎంచుకున్నాడు అనగా వాటికి ఇంతటి విజ్ఞానాన్ని, ఇంతటి వ్యవస్థను ఒక అత్యున్నతమైన ఉనికియే ఇచ్చిందని, అవి వాటి స్వంత ఆలోచనలు కావని తెలుపడానికే. (6వ పేజిలో చదవండి)

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

(2051)హజ్రత్ నుఉమాన్ బిన్ బషీర్ రజియల్లాహ్ అన్హు ఇలా ఉల్లేఖించారు: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. హలాల్ (ధర్మబద్ధం) కూడ విడమర్చి తెలుపబడింది, హరామ్ (ధర్మనిషేదం)కూడ విడమర్చి తెలుప బడింది. వాటి మధ్యలో కొన్ని సంశయ ములు గలవు. కావున పాపాలకు కారణములైన వాటిని ఎవరైతే వదిలి వేస్తారో వారు ఒక స్పష్టమైన పాప కార్యములను వీడిన వారు అగుదురు. కాని ఎవరైతే వాటి దరికి చేరుటకు సహసించె దరో వారు అతి త్వరలో అట్టి పాపములకు పాల్పడుదురు. అవిధేయతను తెల్పునట్టి ఆదేశాలు అల్లాహ్ యొక్క కంచెచెనును పోలి ఉండును. అట్టి కంచెకు చుట్టు ప్రక్కల మేపువారు అట్టి కంచెలోకి కూడ ప్రవేశించెదరు.

(2056)హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జైద్ మాజ్‌ని ఇలా ఉల్లేఖించారు. ఒక వ్యక్తిని గూర్చి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధిలో అనగా అతడు నమాజ్ చేయుచున్న సమయంలో (వజూ కోల్పోయిన) భ్రమ కల్గుచుండెను. కావున అట్టి సమయంలో నమాజ్‌ను మధ్యలోనే వదిలి వేయవలెనా? అని ప్రశ్నించడం జరిగింది. అందుకు హుజూర్ (స) శబ్ధం వచ్చు వరకు లేదా దుర్వాసన వచ్చువరకు వదిలి వేయకూడదు అని తెలిపారు. మరియు (ముహమ్మద్) ఇబ్నే అబీ హఫ్సా జహెరీ నుండి ఇలా సేకరించి, క్రోడీకరించారు. అనగా శబ్ధం వచ్చినప్పుడు లేదా దుర్వాసన వచ్చినప్పుడు మాత్రమే వజూ చేసుకోవలసి ఉంటుంది.
(సహి బుఖారి, సంపుటి 4, కితాబుల్ బుయూఉ, ప్రచురణ 2008, ఖాదియాన్).

**ఈ సంచికలోని అంశాలు:**

1 ⇔ జుమా ప్రసంగం 13 మే 2022 2వ పేజిలో........
2 ⇔ జుమా ప్రసంగం 20 మే 2022 7వ పేజిలో........

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రొపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

హ్రజత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహ్ తాలా అన్‌హు కాలంలో ఎగిసి పడిన అల్లరులు, వాటిని అణిచివేయడం కోసం జరిగిన యుద్ధాల ప్రస్తావన కొనసాగుచున్నది.

సజాహ్‌ను గూర్చిన వివరాలు ఈ విధముగా గలవు. ఆమే పూర్తి పేరు సజాహ్ బిన్త్ హారిస. అమే బిరుదు ఉమ్మే సాదిర్. అరబ్‌కు చెందిన ఒక జోతిష్యురాలు. ఈమే ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి తరువాత కొంచం అటు ఇటుగా ఉన్న సమయంలో వెలిసిన అసత్య ప్రవక్తుత్వపు ప్రకటన చేసిన మరియు తిరుగుబాటు చర్యలకు పాల్పడిన నాయకులు, నాయకురాల్లలో ఒకరు.

సజాహ్ తన సైన్యంతో యమామ చేరుకోవడంతో ముసైల్మాకు భయం పట్టుకున్నది. ఈ క్రమంలో అతడు ఒకవేళ సజాహ్ సైన్యంతో పోరాడినచో తన బలం తగ్గుతుందని, దాన్ని అవకాశంగా తీసుకొని ఇస్లామీయ సైన్యం తనపై దాడి చేస్తుందని, ఆ సమయంలో చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి తెగల వారు కూడ తనకు సహాయం చేయుటకు ముందుకు రారు అని గ్రహించాడు. అందుకే సజాహ్‌తో ఒప్పందం చేసుకోవడం ఉత్తమం అని నిర్ణయించుకున్నాడు.

హ్రజత్ ఖాలిద్ రజి మాలిక్ బిన్ నువైరహ్‌ను తమ వద్దకు పిలిపించుకున్నారు. సజాహ్‌కు సహకరించు విషయంలో మరియు జకాత్ ధనమును అడ్డుకొను విషయంను గూర్చి అతనిని హెచ్చరించారు.

ఖాలిద్ మాలిక్ బిన్ నువైరహ్‌ను జకాత్‌ను అడ్డుకోవడం వలనే హత్య చేశారు. ఈ శిక్ష సమంజసమైనదే. అతని మరణం వలన ఉమ్మే తైమీమ వివాహం రద్దు అయిపోయింది. ధర్మభ్రష్టుల మహిళలను గూర్చి ఖుర్‌ఆన్ ఆదేశమేమనగా యుద్ధ మైదానంలో దొరికిన శత్రుసైనికుల భార్యలను ఖైదీ చేయాలి గాని హత్య చేయకూడదు. ఇమాం సర్‌ఖసి గారు కూడ ఈ విషయం ను గూర్చియే ప్రస్తావించారు.

ఖాలిద్ రజి ముసల్మానులను సిద్ధము చేసుకొని తన వెంటపెట్టుకొని బనూ హనీఫా తెగ వారి వద్దకు అనగా ముసైల్మా లేదా ముసైల్మా నాయకత్వం వహించునట్టి వారితో యుద్ధం చేయడానికి బయలు దేరినారు.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హ్రజత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 13 మే 2022, (13 హిజ్రత్ 1400 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ - اَلرَّحْمٰنِ الرَّحِيْمِ - مٰلِكِ يَوْمِ الدِّيْنِ -

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ - اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ -

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ -

హ్రజత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహ్ తాలా అన్‌హు కాలంలో ఎగిసి పడిన అల్లరులు, వాటిని అణిచివేయడం కోసం జరిగిన యుద్ధాల ప్రస్తావన కొనసాగుచున్నది. ఈ క్రమంలో హ్రజత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి బుతాహ్ ప్రాంతం వైపు ముందుకు సాగిపోవడం, మాలిక్ బిన్ నువైరహ్‌ను ఎదురించు ఘట్టాల పూర్తి వివరణలు ఈ విధముగా గలవు. బుతాహ్ అనునది బనూ అసద్ ప్రాంతంలో ఉన్నటు వంటి ఒక చెలిమ పేరు. (ఫలితముగా ఆప్రాంతానికి ఆ పేరు వచ్చింది)మాలిక్ బిన్ నువైరహ్ బనూ తైమీమ్ వంశానికి చెందిన బనూ యర్బూ తెగకు చెందినవాడు. ఇతడు హిజ్రి 9వ సంవత్సరంలో తమ తెగ ప్రజలతో కలసి మదీనాకు వచ్చి ఇస్లాంను స్వీకరించాడు. మాలిక్ బిన్ నువైరహ్ తమ తెగకు చెందిన నాయకులలో ఒక నాయకుడు. అరబ్‌లోనే ప్రముఖ వీరులలో, గుర్రపు స్వారీ చేయువారిలో ఒకరిగా గుర్తింపు పొందినవాడు. ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం అతనిని అతని తెగ వారి జకాత్‌ను సేకరించు మరియు (మదీనాలో) జమా చేయు బాధ్యతల రీత్య అతనిని జకాత్ సేకరులుగా నియమించారు. కాని ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన తరువాత అరబ్ దేశస్తులు ధర్మభ్రష్టత్వమును అవలంభించుతూ, తిరుగుబాటుకు పాల్పడినప్పుడు మాలిక్ బిన్ నువైరహ్ కూడ వారిలో కలిసిపోయాడు. ఈ క్రమంలో అతడికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి మరణవార్త తెలియగానే అతడు ముందుగా సంతోషంతో, ఆనందంతో ఉత్సాహాలు చేసుకున్నాడు, అతని కుటుంబీకులు గోరింటాకు పెట్టుకున్నారు. డప్పులు వాయిస్తూ నృత్యాలు చేశారు, అలా వారు ఒక పండుగ వాతవరణంను నెలకొల్పుకున్నారు. అంతేగాకా వారి మధ్యలో ఉన్నటు వంటి ముసల్మానులలో ఎవరైతే జకాత్ ప్రాధాన్యతను తెలుసుకొని జకాత్‌ను చెల్లించుటకు ముందుకు వచ్చి ముసల్మానుల కేంద్రమైన మదీనాకు జకాత్ నగదును సాగనంపారో అట్టి ముసల్మానులందరిని అతడు హత్య చేశాడు. కావున ఇక్కడ గుర్తుంచుకోవలసిన విషయమేమనగా ధర్మభ్రష్టత్వంను స్వీకరించినందుకే వారిని హత్య చేయలేదు, వారితో కఠినముగా వ్యవహరించలేదు. వాస్తవానికి వారు ముసల్మానులకు నష్టాన్ని చేకూర్చారు.

మొత్తానికి ఈ ఆంశాన్ని గూర్చిన మరో ముఖ్యవిషయమేమనగా, వారు ఒకవైపు జకాత్‌ను చెల్లించుటకు నిరాకరించారు. అంతేగాకా జమా చేయబడిన జకాత్ నగదును కూడ తిరిగి వారి తెగకు చెందిన ప్రజలలో పంచిపెట్టారు. మరోవైపు అసత్య ప్రవక్తుత్వ ప్రకటన చేసినటు వంటి తిరుగుబాటు దారులైన మరియు ఒక పెద్ద సైన్యంతో మదీనాపై దాడి చేయుటకు బయలుదేరిన సజాహ్ బిన్త్ హారిసతో చేతులు కలిపారు. (అల్ అసాబ ఫిత్తమీజుస్సహాబ, సంపుటి 5, పుట 560, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్)(సీరత్ సయ్యదినాసిద్దీఖ్ అబూబకర్ రజి రచయిత అబూన్నసర్ అనువాదం పుట 598, 713, మిస్తాఖ్ బుక్ కార్నర్ లాహోర్)(ఫ్రాంగ్ సీరత్, పుట 63, జవార్ అకాడమీ కరాచి)(ముఅజముల్ బల్దాన్ సంపుటి 1, పుట 527)

సజాహ్‌ను గూర్చిన వివరాలు ఈ విధముగా గలవు. ఆమే పూర్తి పేరు సజాహ్ బిన్త్ హారిస. అమే బిరుదు ఉమ్మే సాదిర్. అరబ్‌కు చెందిన ఒక జోతిష్యురాలు. ఈమే ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి తరువాత కొంచం అటు ఇటుగా ఉన్న సమయంలో వెలిసిన అసత్య ప్రవక్తుత్వపు ప్రకటన చేసిన మరియు తిరుగుబాటు చర్యలకు పాల్పడిన నాయకులు, నాయకురాల్లలో ఒకరు. ఈ సజాహ్ తెగవారు బనూ తైమీమ్ వారితో బంధుత్వాన్ని కల్గియున్నారు. తల్లి పరంగా చూసినచో క్రైస్తవ మతానికి చెందిన బనూ తఘ్లబ్ తెగవారితో కూడ ఈమేకు బంధుత్వాలు గలవు. సజాహ్ స్వయంగా కూడ క్రైస్తవురాలే. తమ పూర్వీకులు కూడ క్రైస్తవులే కావున క్రైస్తవ ధర్మంను గూర్చి పూర్తి స్థాయి పండితురాలిగా ప్రాచుర్యంను పొందినది. మదీనాపై దాడి చేయాలనే సంకల్పంతో ఈమే తన సైన్యంతో ఇరాక్ నుండి వచ్చింది. కొందరు చరిత్రకారుల అభిప్రాయం మేరకు సజాహ్ ఈరానీయుల కుట్రలో బాగంగానే అరబ్ ప్రాంతంలోకి చొరబడింది. తద్వారా అవకాశాన్ని చూసుకొని ఈరానీయులు కోల్పోయినా భూభాగపు ప్రాంతాలను మరల చేజిక్కుంచుకోవడంలో ఈరానీయులకు తోడ్పడాలనేది వ్యూహం. మొత్తానికి సజాహ్ ఆయా కారణాలకు ప్రభావితురాలై అరబ్ ప్రాంతంలోకి చొరబడింది. ఈ క్రమంలో ఆమే ముందుగా తమ తెగకు చెందిన బనూ తైమీమ్ వారిని కలుసుకోవడం స్వాభిక చర్యలో భాగమే. వారిలో ఒక వర్గం వారు జకాత్ చెల్లించాలని మరియు ఖలీఫతుర్రసూలుల్లాహ్ పట్ల విధేయతను చూపాలనే అభిమతంపై ఉండగా మరొక వర్గం వారు మాత్రం వ్యతిరేకించసాగారు. వీరిలోనే మూడవ వర్గానికి చెందిన కొందరికి ఏమి చేయాలో, ఏమి చేయకూడదో అర్థం కాని పరిస్థితి. మొత్తానికి ఈ అభిప్రాయ బేధాలు ఎంతటి తీవ్రరూపాన్ని దాల్చాయనగా వారు పరస్పరం పోరాడుకోవడం, దాడులు చేసుకోవడం, యుద్దానికి తలపడడం వంటివి కార్యరూపం దాల్చాయి. ఈ తరుణంలో వారి వద్దకు సజాహ్ వస్తున్న , మరియు సజాహ్ మదీనా వరకు చేరుకొని హ్రజత్ అబూబకర్ రజి సైన్యంతో యుద్ధం చేయాలనే సంకల్పాన్ని కల్గియున్నదనే వార్త కూడ ఆ తెగవారికి తెలిసింది. ఫలితముగా ఈ విభేదాలు ఇంకా తీవ్రరూపాన్ని దాల్చాయి. తన పెద్ద సైన్యంతో ఒక్కసారిగా బనూ తైమీమ్ వర్గీయుల మధ్యకు చేరుకోవలనే మరియు తన ప్రవక్తుత్వంను వారి ముందు ప్రకటించి వారిని విశ్వసింప జేసుకోవాలని, తద్వారా తన తెగవారంత ఒకేతాటిపై ఏకమౌతారనే ధృడ సంకల్పంతో సజాహ్ వేగంగా వస్తుంది. అంతేగాకా ఉయయినా వారి వలే బనూ తైమీమ్ కు చెందిన వారు కూడ బనూ యర్బూఊ తెగ వారు ఖురైష్ తెగవారి కంటే గొప్పవారని ప్రచారం చేసుకుంటారని, ఎందుకనగా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందారు కాని సజాహ్ మాత్రం సజీవంగానే ఉన్నట్లుగా సాక్ష్యాన్ని చూపుతారని, ఆ తరువాత బనూ తైమీమ్ వారిని కూడ తోడుగా తీసుకెళ్ళి మదీనాపై దాడి చేయవచ్చునని పథకాన్ని రచించింది. అలా తన పథకం ప్రకారంఅబూబకర్ రజి సైన్యంతో యుద్ధం చేసి విజయాన్ని సాధించిన తరువాత మదీనాను ఆక్రమించవచ్చునని భావించింది. మొత్తానికి సజాహ్ మాలిక్ బిన్ నువైరహ్‌ల మధ్య పరస్పరం సంప్రదింపులు జరిగాయి. అనగా సజాహ్ తన సైన్యంతో బనూ యర్బూఉ ప్రాంతపు సరిహద్దులకు చేరుకొని, ఇతర తెగకు చెందిన నాయకుడు మలిక్ బిన్ నువైరహ్‌తో సంధి చేసుకోవడం కోసం, మరియు మదీనాపై దాడి చేయడం కోసం తనతో పాటు కలిసి రావాలని ఆహ్వానాన్ని పంపించింది. అందుకు మాలిక్ సంధి అయితే చేసుకున్నాడు కాని మదీనాపై దాడి చేయు విషయంను విరమించుకోవాలని ఆమేకు సూచించాడు. అంతేగాకా మదీనా చేరుకొని అబూబకర్ సైన్యంపై దాడి చేయుటకు బదులుగా ముందుగా మన తెగల

మధ్యలో ఉన్నటు వంటి వైశమ్యాలను దూరం చేసుకోవడం ఎంత ఉత్తమమం అని కూడ తెలిపాడు. సజాహ్‌కు కూడ ఈ సలహా ఎంతో ఉపయోగకరమైనదిగా అనిపించింది. కావున మీ ఇష్టప్రకారమే నడుచుకుందామని సంఘీభావాన్ని తెల్పింది. అంతేగాకా నేనొక బనూ యర్బూతెగకు చెందిన మహిళను. అందువలన నీవు చెప్పినట్లుగానే నేను నడుచుకుంటాను అని కూడ అన్నది. సజాహ్ మాలిక్‌తోనే గాకుండా బనూ తైమీమ్‌కు చెందిన ఇతర నాయకులతో కూడ సంధి చేసుకోవడం కోసం ఆహ్వానించింది. కాని వకీ తప్ప మిగిలిన వారెవ్వరు కూడ అంగీకరించలేదు. ఫలితముగా సజాహ్ మరియు మాలిక్, వకీలు తమ తమ సైన్యాన్ని తీసుకొని ఇతర నాయకులపై దాడి చేశారు. భీకరమైన యుద్ధం జరిగింది. ఫలితముగా ఇరుపక్షాల సైన్యంలో చాలా పెద్ద సంఖ్యలో సైనికులు మృతి చెందారు. ఒకే తెగకు చెందిన ప్రజలు ఒకరినొకరు ఖైదీలుగా బంధించుకున్నారు. కాని కొంత కాలం తరువాత మాలిక్ మరియు వకీలు తాము ఆ మహిళను అనుసరించి చాలా పెద్ద తప్పు చేశామని తెలుసుకున్నారు. అందువలన వారు ఇతర నాయకులతో మరల శాంతియుత ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. ఎవరి ఖైదీలను వారు వారికి తిరిగి ఇచ్చుకున్నారు. ఆ విధముగా తైమీమ్ తెగలో మరల శాంతియుత వాతవరణం నెలకొన్నది. ఇక్కడ సజాహ్ అనుకున్నట్లు జరగడం లేదని, ఏ లక్ష్యముతో వచ్చిందో ఆ లక్ష్యము నెరవేరడం లేదని గ్రహించిన తరువాత ఆమే తైమీమ్ తెగ వారి నుండి తన సామాగ్రిని తీసుకొని మదీనావైపు బయలుదేరింది. నిబాజ్ అనే నగరానికి చేరుకున్న తరుణంలో ఔస్ బిన్ ఖుజామాతో ఆమేకు తలపడవలసి వచ్చింది. అందులో సజాహ్ ఓటమిపాలైనది. ఔస్ బిన్ ఖుజామా ఆమేను ఇకపై మదీనాపై దాడి చేయను అని గట్టిగా వాగ్దానం తీసుకున్న తరువాతనే తిరిగి వెనుకకు పంపాడుతీ ఘటన తరువాత జజీరాకు చెందిన సైనిక నాయకులు ఒకచోట ఏకమై మీరు మాకు ఎలాంటి ఆదేశాలు ఇస్తున్నారు?, మాలిక్ మరియు వకీ ఇరువురు వారి వారి నాయకులతో ఒప్పందం కుదుర్చుకున్నారు కావున వారు మనకు ఎట్టి పరిస్థితులలో సహకరించరు. పైగా వారి ప్రాంతంలో నుండి వెళ్ళుటకు ఇష్టపడడం లేదు. ఇకపై మనం మదీనా వైపు తిరిగి చూడమని ఇక్కడి ప్రజలతో కూడ ఒప్పందం చేసుకున్నాము కావున ఏమి చేయాలో మీరే చెప్పండి? అని అడిగారు. అందుకు సజాహ్ ఇలా సమాధానం ఇచ్చింది. మదీనాకు వెళ్ళు మార్గం లేన్నంత మాత్రంన భయపడవలసిన పని ఏమి లేదు. మీరు యమామ వైపు ప్రయాణం కొనసాగించండి. అందుకు వారు యమామ వారు ప్రతిష్ట, ప్రభావరీత్య మనకంటే చాలా గొప్పవారు. ముసైల్మా సైన్యం మరియు సామార్థ్యం కూడ చాలా ఎక్కువగా ఉన్నది. అని అన్నారు. మరొక కథనములో ఈ విధముగా గలదు. సజాహ్ సైన్యాధికారులు భవిష్య కార్యాచరణను గూర్చి ఆమేను అడిగి తెలుసుకోగా అందుకు ఆమే వారితో ఇలా అన్నది. అలైకుం బిల్ యమామ, వద్దుఫూ దఫీఫల్ హమామహ్ ఫన్నహా ఘజ్వతున్ సర్రామహు లా యల్‌హఖుకుం బఅదహా మలామహ్ అనగా యమామకు బయలు దేరండి. పావురం కంటే వేగంగా వారిపై దాడి చేయండి. వారితో ఒక భీకర యుద్ధం చేయవలసి ఉంటుంది. ఆ యుద్ధం తరువాత మీకు ఎన్నడు కూడ అవమానంను భరించవలసిన సమయం రాదు అని అన్నది. ఆమే సైన్యం ఆమేను అవతార పురుషురాలిగా భావిస్తూ, ఆమేపై దైవవాణి అవతరిస్తుందని భావించేవారు. అందుకే ఆ పదాలను కూడ దైవవాణిగా భావించి ఈ వాక్యాలను విన్న తరువాత ఆమే ఆదేశాలను పాటించారు. నిజానికి వారికి ఆమే ఆదేశాలను పాటించడం తప్ప మరో మార్గమే లేకుండెను. (హజ్రత్ అబూబకర్ సిద్ధీఖ్ రజి, రచయిత ముహమ్మద్ హుస్సైన్ హైకిల్, అనువాదం షేక్ అహ్మద్ పాని పత్, పుట 193–198, ఇస్లామీ కుతుబ్ ఖానా) ( ఉర్దూ దాయిరా మాఅరుఫ్ ఇస్లామీయ సంపుటి 10, పుట 738, ప్రచురణ లాహోర్).

సజాహ్ తన సైన్యంతో యమామ చేరుకోవడంతో ముసైల్మాకు భయం పట్టుకున్నది. ఈ క్రమంలో అతడు ఒకవేళ సజాహ్ సైన్యంతో పోరాడినచో తన బలం తగ్గుతుందని, దాన్ని అవకాశంగా తీసుకొని ఇస్లామీయ సైన్యం తనపై దాడి చేస్తుందని, ఆ సమయంలో చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి తెగల వారు కూడ తనకు సహాయం చేయుటకు ముందుకు రారు అని గ్రహించాడు. అందుకే సజాహ్‌తో ఒప్పందం చేసుకోవడం ఉత్తమం అని నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలోనే అతడు ముందుగా బహుమానాలను, కానుకలను పంపాడు. ఆ తరువాత స్వయముగా అతడే కలవడానికి అనుమతిని కోరాడు. అందుకు సజాహ్ అతనిని కలుసుకోవడానికి అనుమతినిచ్చింది. ఫలితముగా ముసైల్మా బనూ హనీఫాకు చెందిన 40 మంది యువకులతో కలసి సజాహ్‌ను కలవడానికి వెళ్ళాడు. ఒంటరిగా చాలా విషయాలను గూర్చి మాట్లాడుకున్నారు. ఆ మాటల సందర్భంలోనే ముసైల్మా సజాహ్‌కు కొన్ని వాక్యములను వినిపించాడు. వాటిని వినగానే ఆమే చాలా ప్రభావితురాలైంది. సజాహ్ కూడ ప్రతి సమాధానంగా అలాంటి వాక్యములను వినిపించింది. ఆ తరువాత సజాహ్‌ను పూర్తిగా వశపర్చుకోవడం కోసం, ఆధిక్యతను సంపాదించడం కోసం ముసైల్మా సజాహ్‌కు ఒక సలహాను ఇచ్చాడు. అదేమనగా మనం ఇరువురం మన ప్రవక్తుత్వాలను ఒకటిని చేద్దాం. అందుకు మనం ఇరువురం వివాహ బంధంతో ఒకటి అవుదాం అని తెలిపాడు. వివాహ ప్రస్తవన తీసుకరాగా, అందుకు సజాహ్ కూడ అంగీకరించింది. ముసైల్మాతో పాటుగా అతని క్యాంప్‌లోకి వెళ్ళిపోయింది. మూడు రోజుల పాటు అక్కడే ఉండి, నాలుగవ రోజు తన సైన్యంవద్దకు తిరిగి వచ్చింది. ఆపై ముసైల్మా నిజాయితి పరుడని అందుకే అతడిని వివాహం చేసుకున్నట్లుగా తన సైనికులకు తెల్పింది. అందుకు కొందరు ప్రజలు మెహ్‌ర్‌ను నిర్ణయించుకున్నారా? అని అడిగారు. అందుకు ఆమే నిర్ణయించుకోలేదు అని సమాధానం ఇచ్చింది. అందుకు ప్రజలు మీరు తిరిగి వెళ్ళండి, మెహ్‌ర్‌ను నిర్ణయించుకోండి, ఎంతుకనగా మీలాంటి గొప్పవారు మెహ్‌ర్ లేకుండా వివాహం చేసుకోవడం శోభించదు అని అన్నారు. అందుకు ఆమే ముసైల్మా వద్దకు చేరుకొని మెహ్‌ర్‌ను గూర్చి మరియు తన రాకకు చెందిన ముఖ్యోద్దేశమును గూర్చి వివరించగా ముసైల్మా ఆమే కోసం ఫజర్ మరియు ఇషా నమాజ్‌లలో తగ్గింపు చేశాడు. అనగా ఫజర్ మరియు ఇషా నమాజ్‌లను తగ్గిస్తున్నట్లుగా, తొలిగిస్తున్నట్లుగా ప్రకటించాడు. ఇక మెహ్‌ర్ విషయానికి వచ్చినచో యమామ నుండే వచ్చే ఆధాయంలో సగం ఆధాయంను సజాహ్‌కు చెల్లించునట్లుగా మెహ్‌ర్‌ను నిర్ణయించాడు. అందుకు సజాహ్ వచ్చే సంవత్సరం ఆధాయపు సగ భాగంను కూడ ఈ సంవత్సరమే చెల్లించమని కోరింది. అప్పుడు ముసైల్మా అర్ధ సంవత్సరపు ఆధాయపు నుండి ఆమే బాగాన్ని ఆమేకు చెల్లించాడు. దానిని తీసుకొని ఆమే జజీరాహ్‌కు బయలుదేరింది. మిగిలిన అర్ధ సంవత్సరపు ఆధాయపు భాగం కోసం కొంత మందిని ఆమేను బనూ హనీఫా తెగలోనే వీడి వెళ్ళింది. సజాహ్ బనూ తఘ్‌లూబ్‌లో నివాస మున్నది. తరువాత కాలంలో ఆమే ప్రాయశ్చిత్తం చేసుకోని ఇస్లాంను స్వీకరించినట్లుగా కూడ ఆమేను గూర్చి చెప్పుకోవడం జరుగుతుంది. మరి కొందరి దృష్టిలో ఆమే హజ్రత్ ఉమర్ రజి గారి ఖిలాఫత్ కాలంలో ఇస్లాంను స్వీకరించినట్లుగా పేర్కొన్నారు. కాని హజ్రత్ అమీర్ ముఆవియా రజి గారు కరువు కాలంలో ఆమేను మరియు ఆమే తెగ వారిని బనూ తైమీమ్ వారి వైపు పంపించారు. అలా అక్కడే జీవితాన్ని కొనసాగిస్తూ ముసల్మానురాలిగానే మృతి చెందినట్లు కూడ చెప్పుకుంటున్నారు.

(హజ్రత్ అబూబకర్ సిద్ధీఖ్ రజి రచయిత ముహమ్మద్ హుస్సైన్ హైకల్, ఉర్ధు అనువాదం, షేక్ అహ్మద్ పాని పత్, పుట 198–199)( తారీఖే తిబ్రి సంపుటి 2, పుట 271, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2012)(అల్ బదాయతు వన్నిహాయతు సంపుటి 7, పుట 259, దారుల్ హిజర్ బేహ్‌రూత్ 1997)

హజ్రత్ అబూబకర్ రజి హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజిను తులైహా అసది వ్యవహారాన్ని చక్కబెట్టిన తరువాత బుతాఅలో సిద్ధముగా ఉన్నటు వంటి మాలిక్ బిన్ నువైరహ్‌తో యుద్ధం చేయడానికి బయలుదేరుము అని ఆదేశించారు.

(తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 257, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2012)

హజ్రత్ ఖాలిద్ రజి బుతాఅ ప్రాంతానికి చేరుకున్న తరుణంలో నువైరహ్ అక్కడ లేకుండెను. నిజానికి మాలిక్ బిన్ నువైరహ్ ఏమి ఆలోచించి ఉండవచ్చుననగా, అతని వ్యవహారం క్లిష్టముగా ఉన్నందున తన సైనికులందరిని ఆస్థుల రక్షణ కోసం పంపించి ఉండవచ్చును. పైగా ఎవరిని కూడ ఒక చోట ఏకం కాకూడదని ఆదేశించ వచ్చును. ఎందుకనగా అంతకు ముందే వారు ఆ మహిళ నుండి విడిపోయారు. కావున పోరాడడం కష్టమవుతుందని భావించవచ్చును. మొత్తానికి హజ్రత్ ఖాలిద్ రజి అనేక సైనిక బృందాలను నలువైపులకు పంపించారు. వారు చేరుకున్న ప్రతి చోట అక్కడి ప్రజలకు ఇస్లాం యొక్క సందేశాన్ని అందించమని, ఒకవేళ వారు వ్యతిరేకించినచో వారిని బంధించండి అని, ఒకవేళ వారు దాడులు చేసినచో వారితో యుద్ధం చేయండని ఆదేశించారు. ఆ బృందాలలో ఒక బృందం మాలిక్ బిన్ నువైరహ్ మరియు అతనితో ఉన్నటు వంటి సఅలబ బిన్ యర్బూ తెగకు చెందిన కొంత మందిని బంధించి హజ్రత్ ఖాలిద్ రజి ముందుకు తీసుకవచ్చారు. వారిలో ఆసిం, ఉబైదహ్, అరీన్ మరియు జాఫర్‌లు ఉన్నారు. బృంద సభ్యులలో హజ్రత్ అబూ ఖతాద్ రజి కూడ ఉన్నట్లు కూడ గలదు. కాని భిన్నాభిప్రాయలు గలవు. ఇక్కడ ఒక కథనములో ఉర్వా తండ్రి ఉల్లేఖనం మేరకు ఆ సందర్భములో ఆ యుద్ధం తరువాత ప్రజలు ఇస్లాంను స్వీకరించారు. మేము అజాన్ ఇచ్చినప్పుడు వారు అఖామత్ పలికారు, నమాజ్ సలిపారు. కావున వారు కూడ అలాగే నడుచుకున్నారు. కాని మరొక కథనములో మాత్రం అలా ఏమి జరుగలేదు అని పేర్కొన్నారు. హజ్రత్ అబూఖతాదహ్ రజి మాత్రం ఇచ్చిన సాక్ష్యం మేరకు వారు అజాన్ ఇచ్చారు, అఖామత్ ఇచ్చారు. నమాజ్ సలిపారు. ఈ భిన్న కథనాల వలన హజ్రత్ ఖాలిద్ రజి వారిని ఖైదీలుగా బంధించారు. (తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 272,273, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2012)

మాలిక్ బిన్ నువైరహ్ యొక్క హత్యోదాంతంను గూర్చి రెండు రకాల కథనాలు అందుబాటులో గలవు. ఒక కథనం మేరకు మాలిక్ బిన్ నువైరహ్‌ను హత్య చేశారని గలదు. మరొక కథనం మేరకు ఆ రోజు రాత్రి ఎంతగా చలి వేసిందనగా ఆ చలికి ఎవరు కూడ తట్టుకోలేక పోయారు. రాత్రివేళ చలి ఇంకా పెరిగి పోవడంను చూసి హజ్రత్ ఖాలిద్ రజి సేవకులకు ఈ విధముగా పిలుపునిచ్చారు. గట్టిగా పిలిపునిచ్చారు. అద్‌ఫిఊ అస్‌రాకుం అనగా మీ ఖైదీలకు వెచ్చదనంను కల్పించండి. అనగా ఖైదీలను చలి నుండి కాపాడడం కోసం తగిన ఏర్పాట్లు చేయండి. కాని బనూ కనాన తెగ వారిలో ఈ జాతియ వాక్యమును అర్థం మరొక విధముగా ఉన్నది. వారి అర్థం ప్రకారం ఆ సామేత యొక్క భావమేమనగా హత్య చేయండి. కావున అక్కడి ప్రాంతీయ సైనికులు వారి జాతీయ అర్థము ప్రకారం ఖైదీలను హత్య చేయమని ఆదేశించారని భావించారు. కావున వారు వెంటనే ఖైదీలను హత్య చేశారు. హజ్రత్ జిరార్ బిన్ అజ్‌వర్ గారు మాలిక్‌ను హత్య చేశారు. మరొక కథనం ప్రకారం అబ్దు బిన్ అజ్‌వర్ అసది మాలిక్‌ను హత్య చేసినట్లు గలదు. కాని కల్బి మాత్రం జిరార్ బిన్ అజ్‌వర్‌యే హత్య చేశాడని

తెలిపారు. హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజిను అరుపులు, ఏడుపులు వినబడడం తో వారు తమ గుడారం నుండి బయటికి వచ్చారు. కాని అప్పటి వరకు సైనికులు ఖైదీలను హత్య చేశారు. ఇక ఏం చేయగలరు. వారు ఇలా అన్నారు. అల్లాహ్ ఏ పనినైతే చేయాలను కుంటాడో ఆ పనిని ఎట్టి పరిస్థితులలోనైన పూర్తి చేసి తీరుతాడు. (తారీఖే తిబ్రి సంపుటి 2, పుట 273,274, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2012)

మరొక కథనములో ఈ విధముగా గలదు: హజ్రత్ ఖాలిద్ రజి మాలిక్ బిన్ నువైరహ్‌ను తమ వద్దకు పిలిపించుకున్నారు. సజాహ్‌కు సహకరించు విషయంలో మరియు జకాత్ ధనమును అడ్డుకొను విషయంను గూర్చి అతనిని హెచ్చరించారు. ఆపై ఇలా అన్నారు. జకాత్ నమాజ్‌తో పాటు అవతరించిన ఆదేశమని నీకు తెలియదా? అని అడిగారు. అనగా రెండు సమాంతర ఆదేశాన్ని కల్గియుంటాయి కదా?, మరి నీవు జకాత్ చెల్లించడాన్ని ఎందుకు నిరాకరించావు? అని అడిగారు. అందుకు మాలిక్ ఈ విధముగా సమాధానం ఇచ్చాడు. మీ మిత్రుడు ఇలాగే తెలిపారు కదా! అనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అభిప్రాయం ఇదే కదా అని అనకుండా రసూలుల్లాహ్ అనే పేరుకు బదులుగా మీ మిత్రుడు, మీ నాయకుడు అనే పదాలతో ఉచ్ఛరించాడు. అందుకు హజ్రత్ ఖాలిద్ రజి వారు మాకు మిత్రుడేనా? మీకు మిత్రుడు కాదా? అని అడిగారు. ఆ తరువాత ఓ జిరార్ ! ఇతని తలను మెడ నుండి వేరుచేయండి అని ఆదేశించారు. కావున అలాగే వేరు చేయడం జరిగింది. (సయ్యిదినా అబూబకర్ సిద్దీఖ్ రజి వ్యక్తిత్వం మరియు వ్యవహారశైలి, డాక్టర్ అలీ ముహమ్మద్ సెలాబి, అనువాదం పుట 332, మక్తబల్ ఫుర్ఖాన్ ముజఫర్ ఘడ్ పాకిస్తాన్)

అతడి మరణంను గూర్చి మరొక కథనము ఇలా గలదు:

చారిత్రక కథనం ప్రకారంగా చూసినచో ఈ క్రమంలో అబూఖతాదహ్ ఖాలిద్ రజితో మాట్లాడినారు. వారి ఇరువురి మధ్య జరిగిన సంభాషణలు జరిగాయి, ఈ సందర్భంలో అబూఖతాదహ్ రజి మరియు హజ్రత్ ఖాలిద్ రజిల మధ్య విభేదాలు తలెత్తాయి. అందువలన వారు సైన్యాన్ని వీడి హజ్రత్ అబూబకర్ రజి సన్నిధికి చేరుకొని మాలిక్ బిన్ నువైరహ్ ఇస్లాంను స్వీకరించినా కూడ హజ్రత్ ఖాలిద్ రజి అతనిని హత్య చేశారని, అంతటితో ఆగకుండా అతని భార్యను వివాహం చేసుకున్నాడని, అరబ్ సాంప్రదాయం ప్రకారం యుద్ధ కాలంలో వివాహం చేసుకోవడం శుభసూచకం కాదని గుర్తు చేస్తూ ఫిర్యాదు చేశారు. ఈ విషయంలో హజ్రత్ ఉమర్ రజి కూడ అబూఖతాదహ్ రజి అభిప్రాయాన్ని బలపరుస్తూ వారికి మద్దతు నిచ్చారు.(తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 273-274, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2012)

హజ్రత్ అబూబకర్ రజి అబూఖతాదహ్ రజి చేసిన ఈ పనికి అనగా సైన్యాధ్యక్షుడైన హజ్రత్ ఖాలిద్ రజి అనుమతి లేకుండా సైన్యాన్ని వదిలి మదీనాకు రావడం చాలా ఆగ్రహాన్ని తెప్పించింది. కావున వెంటనే హజ్రత్ ఖాలిద్ రజి వద్దకు తిరిగి వెళ్ళమని ఆదేశించారు. ఫలితముగా హజ్రత్ అబూఖతాదహ్ రజి హజ్రత్ ఖాలిద్ రజి వద్దకు తిరిగి వెళ్ళిపోయారు. (తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 273, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2012)

తారీఖే తిబ్రిలో ఈ అంశంను గూర్చి ఈ విధముగా వివరించబడి యున్నది. హజ్రత్ ఉమర్ రజి హజ్రత్ అబూబకర్ రజి సన్నిధిలో ఈ విధముగా విన్నవించు కున్నారు. ఖాలిద్ రజి ఒక ముసల్మానుడిని హత్యకు కారకుడైనాడు. ఒకవేళ ఇందుకు సరైన ఆధారాలు లభించకపోయినచో కారకుడైనందుకైన అతనిని ఖైది చేయాలి. ఎందుకనగా ఇది హత్యకు సంబంధించిన వ్యవహారం. అంతేగాక హజ్రత్ ఉమర్ రజి చాలా పట్టుబట్టారు కూడ. కాని హజ్రత్ అబూబకర్ రజి తమ చందా సేకరులను గాని సైనాధిపతులను గాని ఖైది చేయుటకు ఇష్టపడేవారు కాదు. అందుకే వారు ఇలా తెలిపారు: ఓ ఉమర్! ఈ విషయంలో మౌనంగా ఉండుము. ఖాలిద్ బిన్ వలీద్ రజి పొరపాటు పడ్డాడు. కావున నీవు అతని విషయం ఇకపై ఒక్క మాట కూడ మాట్లాడకూడదు. ఆపై హజ్రత్ అబూబకర్ రజి మాలిక్ హత్యకు పరిహారంను కూడ చెల్లించారు. హజ్రత్ అబూబకర్ రజి హజ్రత్ ఖాలిద్ రజికు లేఖ వ్రాస్తు వెంటనే రమ్మని ఆదేశించారు. కావున వారు వచ్చి జరిగినదంతయు వివరముగా చెప్పి తన వలన జరిగిన తప్పుకు క్షమాపణలు కోరినారు. హజ్రత్ అబూబకర్ రజి వారిని క్షమించి వేశారు. (తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 273, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2012)

హజ్రత్ అబూబకర్ రజి పరిహారం చెల్లించినందున ధర్మశాస్త్రము ప్రకారం న్యాయం చేయబడింది. కావున ఆ అంశంపై ఇంకా చర్చించవలసిన అవసరమే లేదు. అందుకు హజ్రత్ అబూబకర్ రజి ఈ అంశాన్ని ఇంతటితోనే ముగించాలని ఆదేశించారు.

ఈ ఘటనను గూర్చి అనగా మాలిక్ బిన్ నువైరహ్‌ను గూర్చి, అతని హత్యను గూర్చి ఆరోపణలను గూర్చి సమాధానం ఇస్తూ హజ్రత్ షా అబ్దుల్ అజీజ్ దెహెల్వీ గారు ఇలా వ్రాసారు: వారి పుస్తకం పేరు తోహ్ఫా అస్నా అష్రియా. అందులో ఈ విధముగా లిఖించబడి యున్నది. వాస్తవానికి అక్కడ జరిగినటు వంటి ఘటనను గూర్చి వారు సరిగా తెల్పలేదు. కావున సరైన విషయం పూర్తిగా తెలువనంత వరకు వారిపై ఆరోపణలు చేయడం కూడ సరికాదు. ప్రామాణికమైన సీరత్ మరియు చారిత్రాత్మక గ్రంథాలను చూసినచో ఆ ఘటనను గూర్చి ఈ విధముగా పేర్కొనబడింది. ప్రవక్తుత్వ ప్రకటన చేసిన తులైహా బిన్ ఖువైలద్ అస్‌దీతో హజ్రత్ ఖాలిద్ రజి యుద్ధం చేసిన తరువాత బుతాన్ చుట్టు ప్రక్కల ప్రాంతాల వైపు బయలుదేరినారు. చుట్టు ప్రక్కల ప్రాంతాలకు సైనిక బృందాలను పంపించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశానుసారం మరియు విధానం ప్రకారం ఇలా హితోపదేశం చేశారు. మీరు ఏదైన తెగగాని, జాతి గాని, వర్గంపైగాని యుద్ధానికి వెళ్ళినచో అక్కడ మీకు అజాన్ వినిపించినచో అక్కడ యుద్ధం చేయకండి. ఒకవేళ అక్కడి చుట్టు ప్రక్కల ప్రాంతాలలో అజాన్ వినిపించనిచో దానిని యుద్ధ మైదానంగా భావించి పూర్తి సైనిక చర్యలు చేపట్టండి. దైవికముగా ఆ బృందంలో అబూ ఖతాదహ్ రజి కూడ ఉన్నారు. వారే మాలిక్ బిన్ నువైరహ్‌ను బంధించి హజ్రత్ ఖాలిద్ రజి వద్దకు తీసుకవచ్చారు. అతని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి కాలంలో ఆ బుతాహ్ ప్రాంతపు నాయకత్వం లభించింది. అంతేగాకా ఆ ప్రాంతపు చుట్టు ప్రక్కల ఉన్న ప్రాంతాల నుండి జకాత్ వసూలు చేయు బాధ్యతను కూడ అతనికే అప్పగించడం జరిగింది. జనాబ్ అబూఖతాదహ్ రజి ఆయా చుట్టు ప్రక్కల ప్రాంతాలలో అజాన్ వినిపించినట్లు తెలిపారు. కాని ఆ బృందానికి చెందిన ఇతర సభ్యులు మాత్రం అజాన్ వినబడలేదని చెప్పారు. కాని అంతకు ముందు చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి నమ్మకమైన వ్యక్తులు తెల్పిన విషయంను చూసినచో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి మరణ వార్త విన్న తరువాత మాలిక్ బిన్ నువైరహ్ మరియు అతని కుటుంబ సభ్యులు సంబరాలు చేసుకున్నట్లుగా ఖచ్చితమైన సాక్ష్యాధారాలు లభించాయి. వారి కుటుంబానికి చెందిన మహిళలు గోరింటాకు పెట్టుకున్నారు. డప్పులు మ్రోగించారు. ఎంతో ఆనందంగా సంబరాలు చేసుకున్నారు. ముసల్మానుల కష్టాలను చూసి నవ్వుకున్నారు. అంతకు మించిన మరొక విషయమేమనగా మాలిక్ బిన్ నువైరహ్ ను ప్రశ్నించుచున్నప్పుడు అతని నోటి నుండి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అని కాకుండా అవిశ్వాసులు, దాంబికులు సంబోధించినట్లుగా మాట్లాడసాగాడు. అనగా ఖాల రజులుకుం అవ్ సాహిబుకుం మీ నాయకుడు, మీ పెద్దమనిషి వంటి పదాలు. ఇవియేగాకుండా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి మరణ వార్త విన్న తరువాత మాలిక్ బిన్ నువైరహ్ తాను వసూలు చేసిన జకాత్ మరియు సద్కాత్‌లకు చెందిన నగదును తమ జాతి ప్రజలకు ఆ వ్యక్తి చనిపోవడం మంచిదే అయినది. మీకు సమస్యల నుండి విముక్తి లభించింది అని తెల్పుచూ తిరిగి ఇచ్చివేశారు. ఆయా పరిస్థితులు మరియు ముఖాముఖిగా కొనసాగిన సంభాషణల పరంను చూసిన తరువాత హజ్రత్ ఖాలిద్ రజికు అతడు ధర్మభ్రష్టత్వంను ఎంచుకున్నాడని నిర్ధారించు కున్నారు. కావున వారు రజి అతనిని హత్య చేయమని ఆదేశించారు. మదీనాకు ఈ విషయం తెలియగా మరియు హజ్రత్ అబూఖతాదహ్ రజి కూడ వారి రజి పట్ల కోపాన్ని పెంచుకొని మదీనాకు వెళ్ళినప్పుడు కూడ అందుకు అపరాధి హజ్రత్ ఖాలిద్ రజిను నే పేర్కొన్నారు. ప్రారంభంలో హజ్రత్ ఉమర్ రజి కూడ అన్యాయముగా హత్య చేయబడ్డాడని, అందుకు తప్పకుండా పరిహారం చెల్లించ వలసి ఉంటుందని భావించారు. కాని హజ్రత్ అబూబకర్ రజి హజ్రత్ ఖాలిద్ రజిను పిలిపించి వివరణ కోరినప్పుడు వాస్తవం మొత్తం బయటికి వచ్చింది. ఫలితముగా వారు రజి హజ్రత్ ఖాలిద్‌రజిను నిరపరాధిగా ప్రకటించారు. వారికి ఎలాంటి శిక్షను విధించలేదు. పైగా వారని వారి గత పదవిపైనే కొనసాగనిచ్చారు.

(తోహ్ఫా అస్నా అష్రియా, ఉర్దూ పుట 517-518, అనువాదం ఖలీలుర్రహ్మాన్ నుఅమాని దారుల్ ఇషాఅత్ కరాచి 1982)

మాలిక్ బిన్ నువైరహ్ హత్యను గూర్చి మరొక కథకుడు ఇలా వ్రాసాడు: మాలిక్ బిన్ నువైరహ్‌ను గూర్చిన కథనాలను చూసినచో వాటిలో చాలా విభేదాలు కనిపిస్తుంటాయి. వారిని గూర్చి తెల్పునట్టి కథనాలలో అనేక భిన్న కథనాలు గలవు. అతడు అపరాదా? కాదా? అనే విషయం స్పష్టముగా తెలియడం లేదు.

మాలిక్ బిన్ నువైరహ్‌ను అతని గర్వం, అహం, పొగరుయే అతనిని నాశనం చేసింది. అతనిలో మూర్ఖత్వం మిగిలిపోయింది. లేనిచో అతడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత రసూలుల్లాహ్ గారి ఖలీఫా పట్ల విధేయతను, మరియు బైతుల్ మాల్ కు చెందిన జకాత్ నగదును చెల్లించుటలో ఆలస్యం ఎందుకు చేసేవాడు. మరల వారు ఇలా వ్రాసారు: నా అంచాన ప్రకారం ఈ వ్యక్తి నాయకత్వాన్ని మరియు ఆధిపత్యాన్ని ఆశించేవాడు. వీటికితో తోడుగా తనకు మిత్రులై ఉండి ఇస్లామీయ ప్రభుత్వ పట్ల విధేయతను అనుసరిస్తున్న, ప్రభుత్వ హక్కులను చెల్లిస్తున్న బనూ తైమీమ్‌కు చెందిన కొందరు నాయకులను చూసి మరికొంత ఈర్ష పడేవాడు. ఖిలాఫత్ పట్ల విధేయతను ప్రదర్శించువారిని, జకాత్ చెల్లించువారిని చూసినచో అతనికి కోపం వచ్చేది. అతని మాటలు అతని చేష్టలు రెండు ఇందుకు నిదర్శనమే. అతని ధర్మభ్రష్టత, సజాహ్‌కు అండగా నిలవడం, జకాత్‌కు చెందిన ఒంటెలను తమ జాతి ప్రజలలో పంచిపెట్టడం, అబూబకర్ రజికు జకాత్ చెల్లించ కుండా అడ్డుకోవడం, మంచి, చెడులను దృష్టియందుంచుకొని తన ముస్లిం బంధువు మిత్రులు అతనికి ఎన్ని మంచి మాటలు చెప్పిన వినిపించుకోకపోవడం వంటివి అతడు అపరాధి అని ముద్ర వేస్తున్నాయి. వీటన్నింటిని చూసినచో ఈ వ్యక్తి ఇస్లాంకు దూరంగా అవిశ్వాసానికి దగ్గరగా ఉన్నాడని అర్థమవుతుంది. ఒకవేళ మాలిక్ బిన్ నువైరహ్ కు భిన్నముగా మరొక ఆధారము, సాక్ష్యము లేకున్న కూడ కేవలం అతడు జకాత్‌ను అడ్డుకోవడమే అతడు అపరాధి అని నిర్ధారించుటకు సరిపోతుంది. గత చరిత్ర కారులు అతడు జకాత్ చెల్లించుటకు నిరాకరించినట్లుగా పేర్కొనడం ఒక బలమైన సాక్ష్యంగా పేర్కొన్నారు. ఇబ్నే అబ్దుస్సలాము గ్రంథమైన తబ్కాత్ ఫహూలు షుఅరాఅ లో ఈ విధముగా ఉన్నది. ఖాలిద్ రజి మాలిక్ తో సంభాషించినట్లు అందరు అంగీకరించారు. అతనిని అతని ఆలోచనల నుండి

మార్చుటకు ప్రయత్నించారు. కాని మాలిక్ కేవలం నమాజ్‌ను ఒక్కదానిని స్వీకరించాడు. అనగా నేను నమాజ్ సల్పుతాను. కాని జకాత్‌ను చెల్లించను అని ఖచ్చితముగా చెప్పాడు. అదే విధముగా షరాఅ ముస్లింలో ఇమాం నవవి ధర్మభ్రష్టులను గూర్చి ఈ విధముగా పేర్కొన్నారు. ఈ క్రమంలో చూసినచో వారిలో అనేకులు జకాత్‌ను విధిగా భావించుతూ, దానిని చెల్లించుటకు సిద్ధముగా ఉన్నారు. కాని వారి నాయకులు మాత్రం అందుకు సిద్ధముగా లేకుండా అడ్డుకునేవారు. కొందరు నమాజ్‌తో పాటు జకాత్‌ను కూడ విధిగా భావించి చెల్లించుటకు ముందుకు వచ్చారు. కాని వారి నాయకులు వారిని అడ్డుకునేవారు. వారి చేతులను కట్టివేసేవారు. బనూ యర్బూఉ వారు ఇలాగే చేసేవారు. వారు తమ ప్రజల నుండి జకాత్‌ను జమా చేశారు. ఆపై దానిని హజ్రత్ అబూబకర్ రజి దర్బార్‌కు పంపాలనుకున్నారు. కాని మాలిక్ బిన్ నువైరహ్ దానిని అడ్డుకున్నాడు. వారి జకాత్‌ను ప్రజలలో పంచిపెట్టాడు. ఈ క్రమంలో హజ్రత్ అబూబకర్ రజి మాలిక్ నువైరహ్‌ను గూర్చి పూర్తిగా తెలుసుకు న్నారు. ఆపై ఖాలిద్ బిన్ వలీద్ రజికు మాలిక్ బిన్ నువైరహ్ హత్యకు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. అబూబకర్ రజి ఈ విషయంలో ఇతరుల కంటే ఎక్కువ వాస్తవాలను తెలుసుకోగలిగారు. పైగా సూక్ష్మమైన కోణంలో పర్యవేక్షణ జరిపారు. ఎందుకనగా వారు రజి ఖలీఫా. నలువైపుల నుండి అన్ని రకాల వార్తలు వారికి చేరుతుంటాయి. పైగా వారి విశ్వాసం కూడ అందరి కంటే ఉన్నతమైనది. ఖాలిద్ రజి విషయంలో వారు ఆలస్యం చేయడానికి గల కారణం వారు రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సాంప్రదాయంను అనుసరించడమే. ఎందుకనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖాలిద్‌కు ఏ బాధ్యతను అప్పగించినా కూడ వారిని ఎన్నడు పదవీచ్యుతుడిని చేయలేదు. నిజానికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు కొన్ని సందార్భలలో వారి చర్యలు సంతృప్తిని ఇవ్వలేదు. కాని హుజూర్ (స) వారి పొరపాట్లను క్షమించివేశారు. ఆపై ప్రజలతో ఇలా అనేవారు. అనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఖాలిద్ రజి గారు తెల్పిన కారణాలను సరైనవిగా భావించేవారు. ఆపై మీరు ఖాలిద్‌కు ఎలాంటి ఇబ్బందిని కల్గించకండి అని ప్రజలకు హితబోధ చేసేవారు. వారు దేవుని ఖడ్గాలలో ఒక ఖడ్గం లాంటి వారు. అల్లాహ్‌తాలా వారిని అవిశ్వాసులపై ఆధిపత్యాన్ని చెలాయించుటకు నియమించాడు. (సయ్యదినా అబూబకర్ సిద్దీఖ్ రజి వ్యక్తిత్వం మరియు వ్యవహార శైలి. అనువాదం డాక్టర్ అలీ ముహమ్మద్ సేలాబి, పుట 333-334 మరియు 337, మక్తబల్ ఫుర్ఖాన్ ముజఫర్ ఘడ్ పాకిస్తాన్)

ఇవియే గాకుండా ఈ క్రమంలోనే మనకు వినిపించు మరొక ఆరోపణ ఏమిటనగా, హజ్రత్ ఖాలిద్ రజి ఉమ్మే తైమీమ్ బిన్త్ మిన్‌హాల్‌ను వివాహం చేసుకున్నాడు. హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజిపై చేయబడు మరొక ఆరోపణ ఏమిటనగా హజ్రత్ ఖాలిద్ రజి యుద్ధ కాలంలో లైలా బిన్త్ మిన్‌హాల్‌ను వివాహం చేసుకున్నాడు. పైగా ఆమే నిర్ణయిత వ్యవధి పూర్తి కాకముందే వివాహం చేసుకున్నాడు. ఈ వివాహాన్ని గూర్చి తారీఖే తిబ్రిలో ఈ పదాలు పొందుపర్చబడ్డాయి, హజ్రత్ ఖాలిద్ రజి ఉమ్మే తైమీమ్ మిన్‌హాల్ కుమార్తెతో వివాహం చేసుకున్నాడు. ఆపై తన వ్యవధిని పూర్తి చేసుకోవడం కోసం సమయాన్ని ఇచ్చారు. ఎందుకనగా అరబ్‌లు యుద్ధ కాలంలో వైవాహిక సంబంధాన్ని కొనసాగించడాన్ని చెడుగా భావించుకునేవారు. ఎవరైన సంబంధాన్ని కొనసాగించినట్లు తెలిసినచో అతనిని దూషిస్తుంటారు. (తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 273, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2012)

అల్లామా ఇబ్నే కసీర్ ఇలా వ్రాసారు: లైలా బిన్త్ మిన్‌హాల్ వ్యవధిని పూర్తి చేసుకున్న తరువాత హజ్రత్ ఖాలిద్ రజి ఆమేను వివాహం చేసుకున్నారు.

(అల్ బిదాయతు వన్నిహాయతు లి ఇబ్నే కసీర్ సంపుటి 3, పుట 318, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్)

అల్లామా ఇబ్నే ఖలిక్కాన్ ఇలా వ్రాసారు: ఉమ్మే తైమీమ్ 3 నెలల వ్యవధిని పూర్తి చేసుకున్న తరువాత హజ్రత్ ఖాలిద్ రజి వారికి వివాహ సందేశం పంపగా, వారు అంగీకారం తెలిపారు. (వఫియాతుల్ అఅయాన్, భాగం 5, పుట 10, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1998)

హజ్రత్ షా అబ్దుల్ అజీజ్ దేహ్‌ల్వి ఈ ఆరోపణకు సమాధానంను ఇస్తూ ఈ విధముగా పేర్కొన్నారు: వాస్తవానికి ఇదొక కల్పిత ఘటన. అందుకే ప్రామాణికమైన మరియు విశ్వసనీయమైన గ్రంథాలలో ఈ ఘటనను గూర్చి ఎలాంటి ప్రస్తావన మనకు లభించదు. కేవలం కొన్ని అప్రమాణిక గ్రంథాలలోనే మనకు ఈ కథనాలు కనిపిస్తుంటాయి. ఇందుకు సమాధానం కూడ ఆ కథనాలకు తోడుగా ఉన్నటు వంటి కథనాలలోనే మనకు లభిస్తుంది. మాలిక్ బిన్ నువైరహ్ ఆ మహిళకు చాలా కాలం క్రితమే విడాకులు ఇచ్చాడు. ఆమే మాలిక్ బిన్ నువైరహ్ భార్యగా చెప్పుకోవడం జరుగుతుంది. కావున అతనిని ఖాలిద్ రజి హత్యచేసి అతని భార్యను హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి వెంటనే వివాహం చేసుకున్నారని, మరి కొందరు కేవలం ఆమేను వివాహం చేసుకోవడం కోసమే అతనిని హత్య చేశారని కూడ పేర్కొన్నారు. కాని మొత్తానికి వారు ఇలా పేర్కొన్నారు. మాలిక్ బిన్ నువైరహ్ ఆ మహిళకు చాలా కాలం క్రితమే విడాకులు ఇచ్చాడు. కాని మూర్ఖత్వపు కాలపు ఆచారం మేరకు అతడు ఆమేను ఇబ్బంది పెట్టడం కోసమే ఆమేను తన ఇంట్లో ఉంచుకున్నాడు. ఈ మూర్ఖత్వపు ఆచారాన్ని అంతం చేయడానికే పవిత్ర ఖుర్ఆన్‌లో ఈ సూక్తి అవతరించిది. వ ఇజా తల్లఖ్‌తుమున్నిసాఅ ఫబలఘ్‌న అజలహున్న ఫలా తఅఝులూ హున్న అనగా మీరు మహిళలకు విడాకులు ఇచ్చిన తరువాత వారి వ్యవధి పూర్తి అయ్యేంత వరకు వారిని మీ ఇళ్ళలోనే ఉండనివ్వండి. కావున ఆ మహిళ విడాకుల వ్యవధి చాలా కాలం క్రితమే పూర్తి అయింది. కావున మరో వివాహం చేసుకోవడానికి సానుకూలమైనది. (తోహ్‌ఫ ఇస్‌నా అష్రియా అనువాదం ఖలీలుర్రహ్మాన్ నుఅమాని పుట 518, దారుల్ ఇషాఅత్ కరాచి 1982) ఎందుకనగా అతడు విడాకులు ఇచ్చినా కూడ తన ఇంట్లోనే ఇన్ని రోజులు ఉండునట్లు చేశాడు.

హజ్రత్ ఖాలిద్ రజి వివాహంను గూర్చి మరొక రచయిత ఈ విధముగా పేర్కొన్నారు. ఉమ్మే తైమీమ్ అసలు పేరు లైలా బిన్త్ సినాన్ మిన్‌హాల్. ఈమే మాలిక్ బిన్ నువైరహ్ భార్య. హజ్రత్ ఖాలిద్ రజి ఆమే ను వివాహం చేసుకొనుటకు చాలా ప్రయత్నాలు చేశారు. ఇందుకోసం చాలా వరకు వాదనలు, చర్చలు కూడ జరిగాయి. వాటి సారంశమేమనగా, ఖాలిద్ రజి ఆమే అందచందాలకు ముగ్దుడై, ఆమేను ప్రేమించాడు. కావున వారు ఎక్కువ కాలం వేచి ఉండలేక పోయారు. ఆమే ఖైదీగా పట్టుబడడంతోనే ఆమేను వివాహం చేసుకున్నారు. దీని అర్థమేమనగా నవూజ్‌బిల్లాహ్ ఇది వివాహం కాదు, అక్రమసంబంధం. కాని ఈ కథనాలు కేవలం కల్పితాలు, వాస్తవానికి చాల దూరముగా ఉన్నవి. ఈ కథనాలు ఏ మాత్రం నమ్మదగి నవి కావు. ఎందుకనగా పూర్వపు గ్రంథాలలో, కథనాలలో ఇలాంటి ఘటనను గూర్చిన ఏ చిన్న ఆధారం కూడ కనిపించడం లేదు. మన ముందు ఉన్నటు వంటి కథనాలకు, గాధలకు ఎలాంటి ప్రామాణికమైన ఆధారాలు లభించడం లేదు.

అల్లామా మా వరది ఇలా తెలిపారు: ఖాలిద్ మాలిక్ బిన్ నువైరహ్‌ను జకాత్‌ను అడ్డుకోవడం వలనే హత్య చేశారు. ఈ శిక్ష సమంజసమైనదే. అతని మరణం వలన ఉమ్మే తైమీమ వివాహం రద్దు అయిపోయింది. ధర్మభ్రష్టుల మహిళలను గూర్చి ఖుర్ఆన్ ఆదేశమేమనగా యుద్ధ మైదానంలో దొరికిన శత్రుసైనికుల భార్యలను ఖైదీ చేయాలి గాని హత్య చేయకూడదు. ఇమాం సర్‌ఖసి గారు కూడ ఈ విషయం ను గూర్చియే ప్రస్తావించారు. ఈ క్రమంలోనే ఉమ్మే తైమీమ్ ఖైదీగా వచ్చినప్పుడు ఖాలిద్ రజి ఆమేను తన కోసం ఎంచుకున్నారు. ఆమే తన వ్యవధిని పూర్తి చేసుకున్న తరువాతనే వారు వైవాహిక జీవితాన్ని ప్రారంభించారు. ఈ అంశాన్ని షేక్ అహ్మద్ షాకిర్ గారు కొన్ని హెచ్చుతగ్గులతో ఈ విధముగా పేర్కొన్నారు. వారు ఇంకా వివరముగా ఇలా తెలిపారు. ఖాలిద్ రజి ఉమ్మే తైమీమ్ మరియు ఆమే కుమారుడిని బానిసలుగా తీసుకున్నారు. ఎందుకనగా వారు యుద్ధ ఖైదీలు. ఇలాంటి మహిళలకు ఎలాంటి వ్యవధి ఉండదు. ఒకవేళ ఏ మహిళ అయినా గర్భిణిగా ఉన్నచో ఆమే యజమాని ఆమే ప్రసవం వరకు దూరం ఉండవలెను. ఒకవేళ గర్భిణి కానిచో కేవలం ఒక మాసపు ఋతుక్రమం వచ్చే వరకు వేచి ఉన్నచో సరిపోతుంది. ఇదే నిబంధన మరియు పద్దతి. ఈ విధానంపై ఎలాంటి ఆరోపణలు, అపోహలు ఉండకూడదు. కాని ఖాలిద్ రజి గారి వ్యతిరేకులు మరియు శత్రువులు ఈ సందర్భాన్ని ఆవకాశంగా మల్చుకోని మాలిక్ బిన్ నువైరహ్ ముసల్మానుడైనా కూడ హజ్రత్ ఖాలిద్ రజి అతని భార్య కోసం అతనిని హత్య చేశారనే తప్పుడు కథనాలను సృష్టించారు. అదే విధముగా వారు హజ్రత్ ఖాలిద్ రజి ఇలాంటి వివాహం చేసుకొని అరబ్ యొక్క సాంప్రదాయాలను, ఆచారలను తుంగలోకి త్రొక్కారని ఆరోపణలు కూడ చేశారు.

ఈ క్రమంలోనే అక్కాద్ ఇలా పేర్కొన్నాడు ఖాలిద్ రజి మాలిక్ బిన్ నువైరహ్‌ను హత్య చేసి అతని భార్యను యుద్ధ మైదానంలోనే వివాహం చేసుకున్నారు. ఈ చర్య మూర్ఖత్వపు మరియు ఇస్లామీయ కాలపు అరబ్‌ల సాంప్రదాయం, ఆచారానికి భిన్నమైన చర్య. ఇలా నడుచుకునేవారు ఇస్లామీయ ధర్మశాస్త్రపు మరియు ముసల్మానుల ఆచారాన్ని ఆదేశాలను వ్యతిరేకించడమే అనబడుతుంది. అక్కాద్ యొక్క ఈ కథనము పూర్తిగా అసత్యమైనది. అరబ్ ప్రాంతంలో ఇస్లాం కంటే ముందు ఇలాంటి సాంప్రదాయాలు ఉండేవి. వారు యుద్ధాలలో విజయం సాధించినప్పుడు శత్రువుల భార్యలను వెంటనే వివాహం చేసుకునేవారు. దానిని వారు గర్వముగా భావించేవారు. ఈ అంశాన్ని గూర్చి డాక్టర్ అలీ ముహమ్మద్ సేలాబి ఈ విధముగా పేర్కొన్నారు. ఈ కథనం మొత్తాన్ని వారు ధర్మశాస్త్ర దృష్టితో చూస్తూ పేర్కొన్నారు. అనగా ఖాలిద్ ఒక మంచి పని చేశారు. అట్టి పని కోసం వారు ధర్మశాస్త్ర మార్గాన్ని అనుసరించారు.

ఈ పని హజ్రత్ ఖాలిద్ రజి కంటే గొప్పవారు కూడ చేసినట్లు ఆధారాలు గలవు. ఒకవేళ ఖాలిద్ రజి యుద్ధకాలంలో లేదా యుద్ధం ముగిసిన వెంటనే వివాహం చేసుకున్నారు అని ఆరోపణ చేసినచో మూరీసీ యుద్ధం ముగిసిన వెంటనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం జువైరహ్ బిన్త్ హారిస్ ను కూడ వివాహం చేసుకున్నారు. వీరు ముస్లిం సమాజం కోసం చాలా శుభప్రదమైన పుణ్యాత్మురాలిగా కీర్తించబడారు. వారి వివాహం వలన వారి వంశానికి చెందిన 100 మంది ఖైదీలు విడదలైనారు. ఎందుకనగా వారందరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారికి అత్తింటి బంధువులైనారు. ఈ వివాహం వలన కల్గిన మరొక శుభధాయకం ఏమనగా, వారి తండ్రి గారు వారిస్ బిన్ జిరార్ కూడ ఇస్లాంను స్వీకరించారు. అదే విధముగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఖైబర్ యుద్ధం తరువాత సఫియా బిన్త్ హుయ్యబిన్త్ అఖ్తబ్‌గారిని కూడ వివాహం చేసుకున్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆదర్శం, నడవడిక మన ముందు ఉన్నప్పుడు ఇలా ఇతరులను ఆరోపించడం, అవమానించడం సరికాదు. (సయ్యదినా అబూబకర్ సిదీఖ్ రజి వ్యక్తిత్వం మరియు వ్యవహార శైలి. డాక్టర్ అలీ ముహ్మద్ సేలాబి పుట 334-336, మక్తబల్

ఫుర్ఖాన్ ముజఫర్ ఘడ్, పాకిస్తాన్)

హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజిపై అనవసరముగా ఆరోపణలు చేశారు. అందుకే ఇంత వివరముగా ఇక్కడ పేర్కొనవలసి వచ్చింది. కొందరు అల్పజ్ఞానులు నేడు కూడ హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్హ్‌పై ఈ అంశంను గూర్చి ఆరోపణలు చేస్తుంటారు. పైగా ఈ విషయంలో హజ్రత్ ఉమర్ రజియే సరిగా స్పందించారు. కాని హజ్రత్ అబూబకర్ రజి నవూజ్ బిల్లాహ్ సరిగా వ్యవహరించలేదు, పైగా తప్పుచేసి హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజిను సమర్ధించారు అని ఆరోపణలు చేస్తుంటారు. నిజానికి ఈ వివరణలన్నింటిని చూసినచో హజ్రత్ అబూబకర్ రజి అన్ని రకాలుగా పరిశీలించిన తరువాతయే తీర్మాణించారు. ఆ ఆరోపణలన్నింటి నుండి హజ్రత్ ఖాలిద్ రజిను కాపాడినారు.

హజ్రత్ ఖాలిద్ రజి యమామ వైపు ప్రయాణం చేయు అంశంను గూర్చి ఈ విధముగా గలదు. హజ్రత్ అబూబకర్ రజి గారు హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజిను అసద్, ఘత్ఫాన్, మరియు మాలిక్ బిన్ నువైరహ్ తెగలతో పోరాడిన తరువాత యమామ వైపు తప్పకుండా బయలు దేరమని ఆదేశించారు. షరీక్ బిన్ అబ్దహ్ ఫజారీ ఇలా పేర్కొన్నారు: నేను బుజాఖా యుద్ధంలో పాల్గొన్న వారిలో ఒకరిని. హజ్రత్ అబూబకర్ రజి సన్నిధికి చేరుకున్నాను. వారు రజి నన్ను ఖాలిద్ రజి సైన్యం వైపు పంపించారు. హజ్రత్ ఖాలిద్ రజి పేరున ఒక లేఖను కూడ నాకు ఇచ్చారు. ఆ లేఖలో ఈ విధముగా వ్రాసి ఉన్నది. అమ్మాబాఅదహు! నీ రాయబారి ద్వారా నీ లేఖ నాకు అందినది. ఆ లేఖలో బుజాఖా యుద్ధంలో లభించిన అల్లాహ్ సహాయ సహకారములను, విజయాన్ని గూర్చి మరియు అసద్, ఘత్ఫాన్‌లతో వ్యవహరించిన విధానాన్ని కూడ వివరించావు. పైగా నేను యమామవైపు బయలు దేరుచున్నాను అని కూడ నీవు పేర్కొన్నావు. నీకు నేను చేయు వసియ్యత్ ఏమిటనగా, ఏకేశ్వరుడైన మరియు అతనికి సాటి లేని అల్లాహ్‌కు ఎల్లవేళల భయపడుము, నీతో పాటు ముసల్మానులు ఉన్నారు. వారితో సున్నితముగా వ్యవహరించుము. వారికి తండ్రి వలే వ్యవహరించుము. ఓ ఖాలిద్! బనీ ముఘీరహ్ వారి హెచ్చులు, గొప్పల నుండి దూరముగా ఉండుము. నేను నీ విషయంలో వారి సలహాలను వినలేదు. సాధారణముగా నేను వారి సలహాలను ఎన్నడు రద్దు చేయలేదు. కావున నీవు బనూ హనీఫా తెగతో యుద్ధం చేయుచున్నప్పుడు చురుకుదనంతో వ్యవహరించుము. గుర్తుంచుకో! బనూ హనీఫా వారి వలే ఇంత వరకు నీకు ఎవరు కూడ ఎదురు పడలేదు. వారందరు నీకు వ్యతిరేకముగానే ఉన్నారు. వారి ప్రాంతం కూడ చాలా విశాలమైనది. కావున నీవు అక్కడికి చేరుకున్న వెంటనే నీవే స్వయముగా సైనిక బాధ్యతలను చేపట్టుము. కుడివైపు మరొక వ్యక్తిని, ఎడమవైపు మరొక వ్యక్తిని, గుర్రపు సైన్యంపై మరొక వ్యక్తిని సేనాధిపతులుగా నియమించుము. గొప్ప గొప్ప అనుచరులు, ముహాజిర్లు, అన్సార్‌లతో తప్పకుండా సలహాలు సంప్రదింపులు జరుపుము. వారి స్థాయిని, గొప్పదనాన్ని గుర్తించుము. పూర్తిగా సిద్ధమైన తరువాతనే యుద్ధ మైదానంలో శత్రుసైన్యంపై దాడి చేయుము. బాణాలకు బాణాలతో, భర్చీలకు భర్చీలతో, ఖడ్గాలకు ఖడ్గాలతో యుద్ధం చేయండి. వారి ఖైదీలను ఖడ్గాల ఆధారంగా బంధించుము, యుద్ధంలో మీరు సృష్టించే రక్తపాతం ద్వారా మీ శత్రువులలో భయాన్ని కల్గించుము. వారిని యుద్ధానికి ప్రేరేపించుము. నా ఆదేశాన్ని చులకనగా చూడకుము అని హెచ్చరిస్తున్నాను. వస్సలాం అలైక.

ఈ లేఖ హజ్రత్ ఖాలిద్ రజికు అందగానే వారు రజి ఆ లేఖను చదివి వినిపించారు. ఆపై మేము విన్నాము, అందుకు అనుగుణముగా పూర్తి విధేయతతో వ్యవహరిస్తాము అని అంగీకరించారు. ఖాలిద్ రజి ముసల్మానులను సిద్ధము చేసుకొని తన వెంటపెట్టుకొని బనూ హనీఫా తెగ వారి వద్దకు అనగా ముసైల్మా లేదా ముసైల్మా నాయకత్వం వహించునట్టి వారితో యుద్ధం చేయడానికి బయలు దేరినారు. అన్సార్‌లలో సాబిత్ బిన్ ఖైస్ రజిను అమీర్‌గా నియమించారు. ఈ ప్రయాణంలో ధర్మభ్రష్టులు ఎదురైన ప్రతిచోట వారికి తగిన గుణపాఠంను నేర్పించారు. మరోవైపు హజ్రత్ అబూబకర్ రజి ఖాలిద్ రజికు సహాయం అందించుటకు ఒక పెద్ద సైన్యాన్ని సాయుధబలగంతో పంపించారు. తద్వారా ఖాలిద్ రజికు వెనుక నుండి ఎవరు దాడి చేయకుండా కాపాడగలరు. ఖాలిద్ రజి ప్రయాణిస్తున్న యమన్ మార్గంలో ధర్మభ్రష్టులైన అనేక మంది గ్రామీణ తెగలవారు ఎదురైనారు. వారితో యుద్ధం చేసి వారిని ఇస్లాం వైపు తీసుకవచ్చారు. మార్గ మధ్యలో సజాహ్‌కు చెందిన కొద్దిపాటి సైన్యం కూడ ఎదురైనది. ఆ సైన్యానికి కూడ సరైన గుణపాఠంను నేర్పించారు. వారితో యుద్ధం చేసి వారికి చాలా భయంకరమైన శిక్షలను విధించారు. ఆ తరువాత యమామపై దాడి చేశారు. (సయ్యదినా అబూబకర్ సిద్ధీఖ్ రజి వ్యక్తిత్వం మరియు వ్యవహారి శైలి. డాక్టర్ అలీ ముహమ్మద్ సేలాబి అనువాదం, పుట 353-354, మక్తబల్ ఫుర్ఖాన్, ముజఫర్ ఘడ్ పాకిస్తాన్)

యమామ యుద్ధ వివరాలు ఇన్షా అల్లాహ్ తదుపరి జుమా ప్రసంగంలో ప్రస్తావించబడును.

సమాప్తం

**(12వ పేజి తరువాత)** వారి జ్ఞాపకార్థం వారి తల్లి మరియు భార్యతో పాటు ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తేలు ఉన్నారు. వారి ఒక్కగానొక్క కుమారుడు డాక్టర్ అత్‌హర్ అహ్మద్ గారుకూడ జీవిత సమర్పితులు. వారి అల్లుడు ఉమర్ ఫారూఖ్ గారు కూడ మురబ్బి సిల్‌సిలాగా సేవలందిస్తున్నారు. మృతుడు లాహోర్ జిల్లా అమీర్ అయినా మలిక్‌తాహిర్ అహ్మద్ గారి మేనల్లుడు.

మృతుని కుమార్తే రజియా తబస్సుం గారు ఇలా వ్రాసారు: వారికి ప్రచారం చేయడం అంటే చాలా ఇష్టం. ఒకరోజు రాత్రి ప్రచారం చేయడం కోసం బయలు దేరినారు. అక్కడ వారిపై యువకులు దాడి చేశారు. మొత్తానికి వారు అక్కడి నుండి ఏదో విధముగా బయటపడ్డారు. కాని ఆ దాడిలో ఒక పిడిగుద్దు వారి కంటిపై పడింది. ఫలితముగా వారి కన్నుకు గాయమైంది. చాలా కష్టముగా ఇంటికి చేరుకున్నారు. కాని ఎవరికి ఆ విషయాన్ని గూర్చి చెప్పలేదు. చాలా సంవత్సరాల తరువాత ఆ కంటిలో సమస్య తలెత్తినప్పుడు డాక్టర్‌కు చూపించగా, అది పాత గాయం వలన ప్రభావితమైంది అని డాక్టర్ గారు అన్నారు. అప్పుడు వారు ఆ రోజు జరిగిన సంఘటనను గూర్చి చెప్పారు. మొత్తానికి వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సందేశాన్ని అందించు క్రమంలోనే తన చూపు మందగించిందని సంతోష పడేవారు.

మలిక్ తాహిర్ గారు ఇలా వ్రాసారు: తబస్సుం మఖ్సూద్ బాల్యం నుండే మంచిని అలవర్చుకున్నాడు. ఉపశాఖలు మరియు జమాఅత్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాలలో సేవలందించు భాగ్యాన్ని వారు పొందేవారు. ఖిలాఫత్ పట్ల చాలా అభిమానాన్ని కల్గియుండేవారు. జమాఅత్ పట్ల పూర్తి విధేయతను, గౌరవాన్ని ప్రదర్శించేవారు. అందరితో కలిసి మెలసి ఉండేవారు. అల్లాహ్‌పై నమ్మకాన్ని పెంచుకున్నారు. పిల్లలకు చాలా ఉన్నతమైన క్రమశిక్షణను నేర్పించారు. వారిని కూడ ఖిలాఫత్ మరియు జమాఅత్ వ్యవస్థతో పటిష్టమైన అనుబంధాన్ని కల్గియుండేలా చాలా వరకు ప్రోత్సహించారు.

హాఫిజ్ ముహమ్మద్ అక్రం ఖురైషి గారు నాయబ్ వకీలుల్ మాల్ సాని గారు ఇలా తెలిపారు. వారితో నాకు చాలా పురాతన అనుబంధం గలదు. పొరుగువారు కూడ. చాలా స్వచ్ఛమైన స్వభావంను, వినయ విధేయతలను, సానుభూతిని, సేవా కార్యక్రమాల దృక్పథాన్ని కల్గియుండేవారు. ఎల్లప్పుడు ఖిలాఫత్ పట్ల అభిమాన్ని వ్యక్త పరిచేవారు. దేవునిపై వారికి పూర్తి నమ్మకం ఉండేది. ఒకరోజు నేను చూశాను. ఒక వ్యక్తికి దైవం పట్ల అవగాహనను గూర్చి నచ్చజెప్పుతున్నారు. దేవునిపై అతనికి ఉన్న ప్రేమ మరియు గౌరవం వలన అతన్ని కళ్ళలో నుండి కన్నీరు కారుచున్నాయి. మరల వారు ఇలా వ్రాసారు: వారితో పనిచేయు మరొక సేవకుడు నాతో ఇలా అన్నారు. వారితో ఇలా అనేవారు. ఎవరు ఏమి చేస్తున్నారు? అని నీవు చూడకుము. ఎవరు ఎన్ని చెప్పిన పట్టించుకోకుము. నీ విశ్వాసాన్ని నీవు కాపాడుకొనుము. ఖిలాఫత్ అనుబంధాన్ని వదిలి వేయకుము. అక్కడ గాకుండా మరెక్కడ కూడ శాంతి లభించదు. ఖుద్దాముల్ అహ్మదియ్య కాలంలోనే జమాఅత్‌తో వారికి చాలా అనుబంధం ఏర్పడింది. ఆనాటి నుండి వారు తమ ప్రాణాలు, ధనమును, సమయాన్ని, గౌరవాన్ని ఎల్లప్పుడు త్యాగం చేయుటకు ముందుండేవారు. పైగా నవ యువకుడు. చురకత్తిలా ఉండేవారు. దృఢ శరీరం, ఎత్తుగా, ఆటగాడి వలే ఉండేవారు. అలా వారికి ఉన్నటు వంటి సామర్థ్యాలన్నింటిని వారు జమాఅత్ సేవకు అంకితం చేసేవారు. చిన్న తనంలోనే వారికి స్పోర్ట్ కోర్ట్ ప్రాక్టిసూకు చెందిన అనుమతి లభించింది. అనేక రకాల పనులను చక్కదిద్దడం కోసం అసాధారణమైన అనుభవాన్ని మరియు తెలివి తేటలను కల్గియుండేవారు. ప్రపంచాన్ని కూడ తిరిగేసి వచ్చేవారు. అంతేగాని తమ స్థితిలోనే ఉండేవారు కాదు. కాని ఎల్లప్పుడు విధేయతతో ఉండేవారు. ఎన్నడు కూడ తమ స్వార్థాన్ని గూర్చి ఆలోచించేవారు కాదు. ఎవరిని వేరు చేసి చూసేవారు కాదు.

అల్లాహ్ తాలా మృతులందరిని మన్నించుగాకా!, కరుణించుగాకా! వారి సంతానానికి వారి సత్కార్యములను కొనసాగించు భాగ్యమును కల్గించుగాకా!

సమాప్తం

---

**(1వ పేజి తరువాత )** ఈ ఉదాహరణను ఎంచుకోవడానికి గల మరొక కారణమేమనగా తేనటీగల వ్యవస్థను సాధారణముగా పరిశీలించిన కూడ మనకు అర్థమవుతుంది. ఇందుకు కారణం వాటి వ్యవస్థ ద్వారా తేన అనే పదార్థం వెలువడుతుంది. అందుకే మానవుడు చాలా బాగా అర్థం చేసుకోగలడు. ఆ వ్యవస్థ వాటిలో ఉండడం వాటికి తెలివి తేటలున్నాయని మనకు చెబుతుంది. కాని అవి ఎల్లప్పుడు ఒకే వ్యవస్థలో ఉ ండడం, ఆ వ్యవస్థలో ఎలాంటి ప్రగతిలేకపోవడం ఆ వ్యవస్థను వాటికి ఒక అత్యున్నత శక్తి ఇచ్చిందని, ఆ వ్యవస్థ బయటి నుండి వచ్చింది కాని వాటికి అవే స్వయముగా ఉ ఏర్పాటు చేసుకోలేదని తెల్పుతుంది.

ఈ సూక్తిలో తేనటీగలు కూడ వివిధ రకాలుగా ఉంటాయనే విషయాన్ని తెలుపడం జరిగింది. కొన్ని గుట్టలపై తేనతొట్టిని ఏర్పాటు చేసుకోగా, మరికొన్ని మైదానంలోని చెట్లపైన, మరికొన్ని ఇళ్ళ మధ్యలో, ద్రాక్ష వంటి మంచెలకు ఏర్పాటు చేసుకుంటాయి. దీని ద్వారా మానవులలో కూడ దైవవాణిని పొందు స్థాయిలు ఒకే విధముగా ఉండవని, కొందరు పర్వత స్థాయిని, కొందరు చెట్ల స్థాయిని, కొందరు సాధారణ తీగల స్థాయిని కల్గియుంటారని తెల్పుతుంది. అనగా కొందరు చాలా ఎత్తులో, మరి కొందరు వారి కంటే తక్కువ స్థాయిలో, ఇంకా కొందరు వారి కంటే తక్కువ స్థాయిలో ఉంటారని అర్థం. ఇందులో **తిల్‌క రుసులు ఫజ్జల్‌నా బఅజహుం అలా బఅజిన్** (బఖ్రాహ్:33)లో తెల్పిన అంశం గలదు. (తఫ్సీర్ సంపుటి 4, పుట 194)

# జుమా ప్రసంగము

**బిసిల్లా హిర్రహ్మా నిర్రహీం. ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వైపు నుండి ముసైల్మా కజ్జాబ్ పేరున వ్రాయునది. అమ్మాబాఅదు. నిశ్చయముగా ఈ భూమండలం అల్లాహ్‌కు చెందినది. అతడు తన దాసులలో ఎవరిని కోరుకుంటాడో వారిని ఈ భూమండలానికి వారసులను చేయును. అంతిమ విజయం ధర్మనిష్టాపరులకే లభించును. మార్గదర్శనంను అనుసరించువారు ఎల్లప్పుడు శ్రేయస్కరంగా ఉంటారు.**

**ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి వైభవోపేత స్థాయి కల్గిన ఖలీఫా రాషిద్ సిద్దీఖే అక్బర్ హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్‌హు గారి మహత్యములు మరియు గొప్ప విశిష్టతలు.**

**ముసైల్మా కజ్జాబ్‌కు వ్యతిరేకముగా జరిగినటు వంటి యుద్ధాల ప్రస్తావన. యమామలో జరిగిన యుద్ధాలు, ఆ దేశ పరిస్థితులు మరియు స్థితి గతులు.**

**జుమా ప్రసంగం చివరిలో సయ్యదినా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు గౌ॥అబ్దుస్సలాం గారు తండ్రి మాస్టర్ మునవ్వర్ అహ్మద్ గారు సదర్ జమాఅత్ ఈల్ ప్లాట్ ఓకాడ, జుల్ఫిఖార్ అహ్మద్ తండ్రి షేక్ సయీదుల్లాహ్ ఫైసలాబాద్, ముకర్రం మలిక్ తబస్సుం మఖ్సూద్ కెనడా గార్ల వివరాల ప్రస్తావన మరియు జుమా నమాజ్ తరువాత జనాజ నమాజ్ చదువించు ప్రకటన.**

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 20 మే 2022, (20 హిజ్రత్ 1400 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి కాలంలో జరిగిన యమామ యుద్ధంను గూర్చిన ప్రస్తావన కొనసాగుచున్నది. యమామ యుద్ధంను గూర్చి ఈ విధముగా లిఖించబడింది. యమామ చాలా ప్రఖ్యాత నగరం. నేడు ఈ నగరం సౌది అరబ్ దేశంలో అంతర్భాగమై ఉన్నది. (ఫ్రాంగ్ సీరత్ అజ్ సయ్యద్ ఫజలుర్రహ్మాన్, పుట 321, జవాహిర్ అకాడమి పబ్లిషర్స్ కరాచి, 2003)( ఉర్దూ దాయిరా మాఆరుఫ్ ఇస్లామీయ సంపుటి 23, పుట 311, దానిష్‌ఘా పంజాబ్ ఆధ్వర్యంలో లాహోర్ 2002)

యమామ ప్రాంతం చాలా పచ్చదనంతో, పంటపొలాలతో నిండిన ప్రాంతం. ఈ క్రమంలోనే యమామ ను గూర్చి యమామ అన్నింటికన్న చాలా అందమైన నగరమని, ఈ నగరంలో సంపద, ఫండ్ల చెట్లు, ఖర్జూర తోటలు అధికముగా ఉన్నాయని లిఖించారు. (ముఅజముల్ బల్దాన్, సంపుటి 5, పుట 506, యమామ పదం, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ )

యమామ నగరంలో బనూ హనీఫా తెగవారు నివసిస్తున్నారు. వీరందరు యుద్ధవీరులు. వీరిని గూర్చి తఫ్సీరే ఖర్తబీ లో సతుద్‌ఔన ఇలా ఖౌమిన్ ఊలి బఅసిన్ షదీదన్ తుఖాతిలూనహుం అవ్ యుస్‌లిమూన (ఫతహ్:17) అనగా మీరు అతి త్వరలో ఒక జాతి వారివైపు పిలువబడుతారు. వారు యుద్ధవీరులు. మీరు వారితో యుద్ధం చేస్తారు లేదా వారు ఇస్లాంను స్వీకరిస్తారు. అనే సూక్తిని విశ్లేషిస్తూ ఇలా పేర్కొన్నారు. హసన్ ఇలా తెలిపారు. చాతుర్యం కల్గిన యుద్ధ వీరులనగా ఫారిస్ మరియు రోమన్‌లు. ఇబ్నే జబీర్ ఇలా తెలిపారు: వారు అనగా హవాజిన్ మరియు సఖీఫ్ తెగలవారు. జుహ్‌రీ మరియు ముఖాతిల్ కూడ ఇలా తెలిపారు. వారు అనగా బనూ హనీఫా మరియు యమామ ప్రజలు, మరియు ముసైల్మాకు సహకరించువారు అని అర్థం. రాఫిఅ బిన్ ఖదీజ్ ఇలా తెలిపారు. మేము ఈ సూక్తిని పఠిస్తున్నాము కాని ఈ చాతుర్యం కల్గిన యుద్ధ వీరులు ఎవరు అనే విషయం మాకు అర్థమయ్యేది కాదు. కాని హజ్రత్ అబూబకర్ రజి కాలంలో బనూ హనీఫా తెగవారితో యుద్ధం చేయడానికి మమ్ము పిలిచారు. అప్పుడు మాకు వీరే వారు అని అర్థమైనది. (అల్ జామిఅ అల్ ఎహ్‌కాముల్ ఖుర్‌ఆన్ అల్లామా ఖర్తబి, పుట 2850-2851, సూరహ్‌ఫలక్, సూక్తి 16, ప్రచురణ దార్ ఇబ్నే హజమ్)

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హిజ్రి 7వ సంవత్సరం ప్రారంభములో లేదా కొందరి ప్రకారం హిజ్రి6వ సంవత్సరంలో అనేక దేశాల చక్రవర్తులకు ప్రచార లేఖలు వ్రాసారు. ఈ క్రమంలోనే హుజూర్ (స) యమామ దేశపు రాజు హౌజ బిన్ అలీ మరియు యమామ ప్రజలను ఉద్దేశించి కూడ ఒక లేఖ వ్రాసారు. ఆ లేఖలో ఆ చక్రవర్తికి మరియు ఆ దేశ ప్రజలకు ఇస్లాం వైపు ఆహ్వానించారు. ఆ తరువాత హిజ్రి 9వ సంవత్సరంలో అనేక బృందాలు మదీనాకు వచ్చాయి. యమామ నుండి బనూ హనీఫా తెగవారు కూడ వచ్చారు. ఆ తెగలో ముజాఅ బిన్ మురార కూడ ఉన్నాడు. అతనికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక బంజరు భూమిని ఆస్తిగా ఇచ్చారు. అతడు హుజూర్ (స)ను అడిగినాడు కూడ. ఈ బృందంలో రజ్జాల్ బిన్ ఉన్‌ఫువ కూడ ఉన్నారు. వారే కాకుండా ముసైల్మా కజ్జాబ్ మరియు సుమామ బిన్ కబీర్ బిన్ హబీబ్‌లు కూడ ఉన్నారు. ఇబ్నే హష్షామ్ దృష్టిలో అతని పేరు ముసైల్మా బిన్ సుమామ కాగా, అతని బిరుదు పేరు అబూ సుమామ, బనూ హనీఫాకు చెందిన ఈ బృందం మదీనాకు వచ్చిన తరువాత ఒక అన్సార్ కు చెందిన మహిళ రమల బిన్త్ హారిస్ ఇంట్లో బస చేశారు. (ఫతూల్ బల్దాన్ లి ఇమామ్ అబుల్ హసన్ అహ్మద్ బిన్ యహ్‌యాల్ బలాజీ, పుట 59, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2000) (సీరతున్నబవియ్యతు లి ఇబ్నే హష్షామ్, పుట 852, ఖదూమ్ వఫద్ బనూ హనీఫా, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2001)

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బైఅత్ చేయుటకు క్రమేణా బృందాలు వచ్చేవి. కావునా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు చెందిన ముసల్మానుల ఇళ్ళలో వారిని బస చేయించేవారు. కావున వారు బస చేసిన ఇళ్ళు రమ్లా బిన్త్ హారిస్ కు చెందిన ఇళ్ళు. ఆమే బనూ నజ్జార్ తెగకు చెందిన ఒక మహిళ. వీరి ఇళ్ళు చాలా విశాలంగా పెద్దగా ఉన్నది. (అల్ ముఫస్సిల్ ఫి తారీఖుల్ అరబ్ ఖబలల్ ఇస్లామ్ జవాద్ అలీ భాగం 5, పుట 258, మక్తబ జరీర్ 2006)

అంతేగాకా బనూ హనీఫాకు చెందిన ప్రజలు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను మర్యాద పూర్వకముగా కలవడానికి వెళ్ళినప్పుడు ముసైల్మాను తమతో పాటు తీసుకవెళ్ళలేదు. అతనికి తమ సామాగ్రి కాపాడు బాధ్యతను అప్పగించి వెళ్ళారు. ఆ బృంద సభ్యులు ఇస్లాంను స్వీకరించిన తరువాత ముసైల్మాను గూర్చి హుజూర్ (స)కు ఓ రసూలుల్లాహ్! మేము మా మిత్రుడిని మా సామాగ్రి మరియు ఒంటెల వద్ద కాపాల పెట్టి వచ్చాము, అతడు మా కొరకు మా సామాగ్రి కొరకు కాపాల కాస్తున్నాడు అని తెలిపారు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బృంద సభ్యులకు ఇచ్చినట్లుగానే ముసైల్మాకు కూడ కానుకలను ఇవ్వమని ఆదేశించారు. ఆపై ఇలా అన్నారు. అతడు స్థాయి పరంగా మీ కంటే తక్కువ కాదు. ఎందుకనగా అతడు తన మిత్రుల సామాగ్రికి కాపాలగా ఉన్నాడు. ఆ తరువాత ఆ బృంద సభ్యులు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధి నుండి వెళ్ళిపోయారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముసైల్మా కొరకు ఇచ్చిన కానుకలను కూడ తీసుకవెళ్ళారు. (సీరతున్నబవియ్యతు లి ఇబ్నే హష్షామ్, పుట 852, ఖదూమ్ వఫద్ బనూ హనీఫా..... దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2001)

ఇక్కడ పేర్కొన్నబడిన కథనం ద్వారా తెలియునదేమనగా, ముసైల్మాతో వచ్చిన బృంద సభ్యులందరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను కలిసారు. కాని ముసైల్మా కలువలేదు. మరికొన్ని కథనాల ప్రకారం ముసైల్మా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను కలిసినట్లుగా కూడ గలదు. సాధారణముగా ముసైల్మా హుజూర్

(స)ను కలిసినట్లుగా కథనాలు గలవు. ఈ క్రమంలో మరో విషయమేమనగా, రెండవసారి వచ్చినప్పుడు కలిసినట్లుగా పేర్కొనడమైనది. మొత్తానికి ఈ కథనానికి చెందిన వివరణలో ఈ విధముగా పేర్కొనబడి గలదు. ఆ బృందం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను కలవడానికి వచ్చినప్పుడు వారిలో ముసైల్మా కూడ ఉన్నాడు. ఈ విషయం వేరే కథనాలలో లిఖించబడి ఉన్నది. ఆ బృంద సభ్యులు ముసైల్మాను దుప్పటిలో కప్పుకొని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి తీసుకవచ్చారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులలో కూర్చొని ఉన్నారు. ఆ సమయంలో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం చేతిలో ఖర్జూరపు కొమ్మ ఉన్నది. ముసైల్మా హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంతో మాట్లాడినారు. ఆపై కొన్ని కోరికలను కోరినాడు. అందుకు హుజూర్ (స) ఒకవేళ నీవు నా చేతిలో ఉన్నటు వంటి ఈ ఖర్జూరపు కొమ్మను అడిగినా కూడ నేను నీకు ఇవ్వను అని తెలిపారు. (సబీలుల్ హుదా వ ర్రిషాద్, అల్ బాబ్ 37, ఫీ వఫూది బనూ హనీఫా... సంపుటి 6, పుట 326, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ 1993)

సహి బుఖారి లో ఉన్నటు వంటి కథనాల ద్వారా తెలియునదేమనగా, ముసైల్మా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలవడానికి వెళ్ళలేదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారే స్వయముగా అతనిని కలవడానికి వెళ్ళారు. ఈ క్రమంలోనే ఉబైదుల్లాహ్ బిన్ అబ్దుల్లాహ్ బిన్ ఉత్బా ఇలా పేర్కొన్నారు. ముసైల్మా కజ్జాబ్ మదీనాకు వచ్చి, హారిస్ కుమార్తె ఇంట్లో బసచేసినట్లు మాకు తెలిసింది. హారిస్ బిన్ కురైజ్ కుమార్తె అతనికి భార్య. పైగా అబ్దుల్లాహ్ బిన్ ఆమిర్ కు తల్లి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అతని వద్దకు వచ్చారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంతో హజ్రత్ సాబిత్ బిన్ ఖైస్ బిన్ షమ్మాస్ రజి కూడ వచ్చారు. వీరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రసంగీకులుగా పిలువబడేవారు. ఆ సమయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చేతిలో ఒక చేతి కర్ర ఉండెను. హుజూర్ (స) ముసైల్మా వద్ద నిలబడి యున్నారు. అతనితో మాట్లాడుతున్నారు. ముసైల్మా హుజూర్ (స)తో ఇలా అన్నాడు. మీరు కోరుకున్నచో మా మధ్యలో మరియు ఈ వ్యవహారం మధ్యలో మమ్ములను వదిలి వేయండి. ఆ తరువాత మీరు మీ తరువాత ఆ వ్యవహారాన్ని మాకు వదిలి వేయండి. అనగా ప్రవక్తుత్వ వ్యవహారం. తీర్మాణం చేయండి. లేదా మీ తరువాత మీ ప్రవక్తుత్వాన్ని మాకు అప్పగించండి అని అడిగారు. అతడు ఈ కోరికను కోరినాడు. అందుకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. ఒకవేళ నీవు నా చేతిలో ఉన్న ఈ చేతి కర్రను అడిగినా కూడ నేను నీకు ఇవ్వడానకి సిద్ధముగా లేను. నాకు స్వప్నంలో చూపించిన వ్యక్తివి కూడ నీవే అని నేను భావిస్తున్నావు. ఇతడు సాబిత్ బిన్ ఖైస్ రజి. ఇతడు నా తరుపున నీకు సమాధానం ఇచ్చును అని చెప్పి అక్కడి నుండి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బయలుదేరినారు. (సహి బుఖారిచ కితాబుల్ ముఘాజి, బాబ్ కిస్సతిల్ అస్వదిల్ అన్స్సి, కథనము 4378)

అదే విధముగా మరొక కథనములో ఈ విధముగా గలదు. హజ్రత్ ఇబ్నే అబ్బాస్‌రజి ఇలా ఉల్లేఖించారు. ముసైల్మా కజ్జాబ్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి కాలంలో వచ్చాడు. ఆపై ఇలా అన్నాడు. ఒకవేళ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ తరువాత నన్ను తన ఉత్తరాధికారిగా నియమించుటకు సిద్ధముగా ఉన్నచో నేను వారిని అనుసరిస్తాను అని అన్నాడు. ఈ కథనము మొదటి కథనానికి వివరణలాగ ఉన్నది. అతడు అక్కడికి తన జాతికి చెందిన అనేక మంది ప్రజలతో కూడి వచ్చాడు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అతని వద్దకు వచ్చారు. ఆ సమయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో హజ్రత్ సాబిత్ బిన్ ఖైస్ బిన్ షమ్మాస్ ఉన్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చేతిలో ఒక ఖర్జూరపు చేతి కర్ర ఉన్నది. ముసైల్మా తన జాతి ప్రజలతో కూర్చొని ఉండగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అతని ముందుకు వచ్చి నిలబడ్డారు. హుజూర్ (స) ఇలా అన్నారు. ఒకవేళ నీవు నన్ను నా చేతిలో ఉన్నటు వంటి ఈ కర్రను అడిగినా కూడ నేను నీకు ఇవ్వను. నీవు నీ విషయంలో అల్లాహ్ తీర్మాణాన్ని మించి ఒక్క అడుగు కూడ ముందుకు వెళ్ళలేవు. ఒకవేళ నీవు వెనుదిరిగినచో అల్లాహ్ తాలా నీ వ్రేళ్ళను కత్తిరించును. పైగా నేను నిన్ను చూస్తున్నాను. నా స్వప్నంలో నీ గురించియే చాలా ఎక్కువగా చూపించడం జరిగింది. ఇతడు సాబిత్ అనగా సాబిత్ బిన్ ఖైస్ రజి ఇతడు నా తరుపున నీకు సమాధానం ఇచ్చును అని చెప్పి అక్కడి నుండి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తిరిగి వెళ్ళిపోయారు. ఇది బుఖారికి చెందిన కథనము. సహి బుఖారి, కితాబుల్ ముఘాజి, బాబ్ వఫ్ది బనీ హనీఫతు వ హదీసి సమామత బిన్ ఉసాలిన్, కథనము 4373)

హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజి మరల ఇలా తెలిపారు. ఎవరిని గూర్చి నాకు స్వప్నంలో చూపించడం జరిగిందో అది కూడ చాలా ఎక్కువగా చూపించడం జరిగిందో అది నీ గురించియే అని నేను భావిస్తున్నాను అని పలికిన రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి వచనమును గూర్చి అడిగి తెలుసుకోగా, హజ్రత్ అబూహురైరహ్ రజి నాతో ఇలా అన్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ఒకరోజు నేను నిద్రిస్తున్నాను. ఆ మధ్యలోనే నా చేతికి రెండు బంగారు కడియాలు ధరించినట్లు నాకు చూపించడం జరిగింది. (ఇది స్వప్నానికి చెందిన దృశ్యం) ఆ దృశ్యం నన్ను ఆలోచింప జేసింది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. స్వప్నంలో నేను బంగారు కడియాలను చూశాను. ఆ దృశ్యం నన్ను చింతింపజేసింది. ఆ స్వప్నంలోనే దైవవాణి ద్వారా వాటిపై ఊదమని తెలుపడం జరిగింది. కావున నేను వాటిపై ఊదాను. అవి ఎగిరిపోయాయి. నేను ఆ స్వప్నానికి అర్థం ఇద్దరు అసత్యులు నా తరువాత ప్రవక్తుత్వ ప్రకటనలు చేస్తారని భావించాను. కథకుడు ఉబైదుల్లాహ్ మరల ఇలా తెలిపాడు. వారిలో ఒకడు అన్సి అతడిని ఫిరోజ్ యమన్‌లో హతమార్చినాడు. రెండవ వ్యక్తి ముసైల్మా కజ్జాబ్. ఇది బుఖారికి చెందిన కథనము. (సహి బుఖారి, కితాబుల్ ముఘాజి, బాబ్ వఫ్ది బనీ హనీఫతు వహదీసి సమామత ఇబ్ని ఇసాలిన్, కథనము 4374) (సహి బుఖారి, కితాబుల్ ముఘాజి, బాబ్ ఖిస్సతుల్ అస్వద్ అన్సీ కథనము 4379)

మొత్తానికి పైన తెల్పిన కథనం ద్వారా తెలియునదేమనగా, ముసైల్మా కజ్జాబ్ ఒకటి కంటే ఎక్కువ సార్లు మదీనాకు వచ్చాడు. మొదటి అతని తెగవారు బృందంగా వచ్చినప్పుడు వచ్చాడు. కాని అప్పుడు అతడు వారి సామాగ్రికి కాపాల దారుడిగానే ఉన్నాడు. ఆ సమయంలో అతడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను కలువలేదు. రెండవ సారి వచ్చినప్పుడు అతడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను కలిసాడు. అప్పుడు అతడు తనను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత ఉత్తరాధిగా ప్రకటించమని కోరినాడు. ఈ కథనము ఆధారము చేసుకొని ఖుఖారి విశ్లేషకులు ఫతహుల్ భారిలో ఈ విధముగా వ్రాసారు. బహుశా ముసైల్మా రెండు సార్లు మధీనాకు వచ్చి ఉండవచ్చును. మొదటి సారి బనూ హనీఫా వారు బృందంగా వచ్చినప్పుడు వచ్చాడు. అప్పుడు ఆ బృందానికి నాయకుడు మరొకరు ఉండెను. అనగా ఆ సమయంలో అతడు ఆ తెగకు ఇంకా నాయకుడు కాలేదు. మరొకరు నాయకుడిగా కొనసాగుచుండెను. ఇతడు అతని ఆధ్వర్యంలో వచ్చెను. అందుకే అతనిని వారి సామాగ్రికి కాపాలాగా నియమించారు. రెండవ సారి వచ్చినప్పుడు ప్రజలు అతని ఆధ్వర్యంలో వచ్చారు. ఆ సమయంలో నే అతడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను కలిసి తన కోరికలను వ్యక్త పరిచాడు. ఇక్కడ మరొక విషయమేమనగా ఒకేసారి కూడ వచ్చి ఉండవచ్చును. అతనికి సహకరిస్తున్న వారిని చూసి, అతని అనుచరులను చూసి అతనికి గర్వం పెరిగి ఉండవచ్చును. అందుకే అతడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను కలువకుండా ఉండడం కోసం స్వయముగా సామాగ్రి వద్ద కాపాలాగా ఉండవచ్చును. కాని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమాభిమానాలతో బృంద సభ్యులకు కానుకలను ఇచ్చునప్పుడు ఇతరులతో పాటు అతనికికూడ కానుకలు ఇవ్వవచ్చును. మరల హదీస్ పదాలను చూసినచో అతడు పెద్ద సంఖ్యలో జనాన్ని తీసుకొని వచ్చినట్లు గలదు. సుమారు 17 మందిని తీసుకొని వచ్చినట్లు పేర్కొనడం జరుగుతుంది. ఈ విషయం కూడ ముసైల్మా ఒకటి కంటే ఎక్కువ సార్లు మదీనాకు వచ్చినాడు అనడానికి ఆధారముగా నిలుస్తుంది. (ఫతహుల్ బారి షరఅ షహి బుఖారి, లి ఇబ్నే హుజర్, సంపుటి 8, పుట 112, కథనము 4373, ఖదీమీ కుతుబ్ ఖానా ఆరామ్ భాగ్ కరాచి)

మొత్తానికి ఈ బృందం యమామాకు తిరిగి వెళ్ళిపోయినప్పుడు అల్లాహ్ తాలా శత్రువు ముసైల్మా ధర్మభ్రష్టతను అవలంభించాడు. ఆపై ప్రవక్తుత్వపు ప్రకటన చేశాడు. అంతేగాకా నన్ను కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తుత్వంలో భాగస్వామిని చేశారని కూడ ప్రకటించాడు.

అంతేగాకా అతడు తన ప్రజలతో మీరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధిలో నా గురించి ప్రస్తావించినప్పుడు అతడు స్థాయి పరంగా, పరపతి పరంగా, విశ్వాస పరంగామీ కంటే తక్కువ వాడు కాదు అని మీతో అనలేదా? అని ప్రశ్నించసాగాడు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ పదాలను ఎందుకు పలికారనగా, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్త అని మీకు తెలుసు. అదే విధముగా నన్ను కూడ వారి ప్రవక్తుత్వంలో భాగస్వామిని చేశారనే విషయాన్ని బనూ హనీఫా వారికి కూడ తెలుసు అని అన్నాడు. అంతేగాకా ముసైల్మా కల్పిత వాక్యాలను తయారు చేసి ప్రజలకు వినిపించేవాడు. ప్రజల కోసం ఖుర్ఆన్ కరీం సూక్తులనుండి వాటిని పోలిన వాక్యాలను తయారు చేసి వినిపించేవాడు. ప్రజలకు నమాజ్‌ను మినహాయించాడు. అతడు తనకంటూ ఒక ధర్మశాస్త్రాన్ని ఏర్పాటు చేసుకున్నాడు. నమాజ్‌లకు మినహాయింపు ఇచ్చాడు. ఒక కథనము ప్రకారం రెండు నమాజ్‌లను

| అహాదీస్ బోధనలు | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

| అహాదీస్ బోధనలు | **"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)*

అనగా ఇషా మరియు ఫజర్ నమాజ్‌లను మినహాయింపు చేశాడు. ప్రజల కోసం మద్యపానాన్ని, వ్యభిచారాన్ని ధర్మబద్ధం చేశాడు. వీటితో పాటు అతడు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్త అని సాక్ష్యమివ్వడం కూడ మొదలు పెట్టాడు. బనూ హనీఫా ప్రజలు ఈ విషయాలను చూసి ఆకర్షితులైనారు. (సబీలుల్ హుదా వర్రిషాద్ బాబ్ 37, ఫి వఫూద్ బనూ హనీఫా.... సంపుటి 6, పుట 326, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1993)(తారీఖే తిబ్రి సంపుటి 2, పుట 271, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1987)

ముసైల్మా శక్తి పెరగడానికి గల మరొక కారణం ఏమిటనగా, రజ్జాల్ బిన్ ఉన్‌ఫువా అతనితో కలిసిపోయాడు. అతడు చాలా తెలివిగా ప్రజల కోసం సౌలభ్యాన్ని కల్పించాడు. ధర్మశాస్త్రాన్ని సులభతరం చేశాడు. ప్రజలతో అల్లాహ్ తాలా నాపై కూడ దైవవాణిని అవతరింపజేశాడు అని ప్రకటించాడు. అంతేగాకా ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్త అని సాక్ష్యమిచ్చాడు. తద్వారా తాను ముసల్మానులను ఇస్లాం నుండి దూరం తీసుకవెళ్ళుచున్నాను అనే భావన ముసల్మానులకు కలుగకుండా చూసుకున్నాడు. ఎంతో కపటత్వంతో అతడు ఈ పనులన్ని చేశాడు. మొత్తానికి మరల ఇలా లిఖించబడింది. ముసైల్మా శక్తి పెరుగటకు గల మరొక కారణం ఏమిటనగా, రజ్జాల్ బిన్ ఉన్‌ఫువా అతనితో కలిసిపోయాడు. ఇతడు కూడ యమామకు చెందినవాడే, ఇతడు కూడ బనూ హనీఫా బృందం తోటే మదీనాకు వచ్చాడు. ప్రస్థానం చేసి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు మదీనాకు వచ్చాడు. మదీనాలో అతడు ఖుర్‌ఆన్ కరీంను నేర్చుకున్నాడు, అదే విధముగా ధార్మిక విద్యను కూడ నేర్చుకున్నాడు.

ముసైల్మా ధర్మభ్రష్టత్వంను అవలంభించినప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం రజ్జాల్ బిన్ ఉన్‌ఫువాను యమామ ప్రజల కోసం ముఅల్లిమ్‌గా మరియు ముసైల్మా అసత్య ప్రకటన నుండి ప్రజలను కాపాడుటకు పంపించారు. కాని ఇతడే ముసైల్మాకంటే పెద్ద ద్రోహిగా తెలినాడు.

ప్రజలు ముసైల్మా పట్ల ఆసక్తిని కనబర్చడంను చూసిన తరువాత అతడు కూడ వారి దృష్టిలో గొప్పవాడిగా కీర్తింపజేసుకోవడం కోసం ముసైల్మాతో చేతులు కలిపాడు. వాస్తవానికి అక్కడి ప్రజలను చక్కదిద్దుటకు, అసత్య ప్రకటనల నుండి ప్రజలను దూరంగా ఉంచడం కోసం పంపించగా ఇతడే ముసైల్మాతో చేతులు కలిపాడు. అంతేగాకా ముసైల్మా యొక్క అసత్య ప్రకటనను స్వీకరించడమే గాకుండా ముసైల్మాను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ ప్రవక్తుత్వంలో భాగస్వాముడిని చేశారని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కు ఒక కల్పిత వాక్యాన్ని ఆపాదించాడు. ఈ అసత్యాన్ని కూడ అతడు ప్రచారం చేశాడు. ఖుర్‌ఆన్ కరీం వద్యను అభ్యసించాడు. అందుకే ప్రజలు అతని మాటలను నమ్మారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులలో ఒకరైన మరియు ఖుర్‌ఆన్ బోధనలను ప్రజలకు నేర్పించువ్యక్తి ముసైల్మా ప్రవక్తుత్వం పట్ల సాక్ష్యమునివ్వడం వలన యమామ ప్రజలకు ముసైల్మా ప్రవక్తుత్వ ప్రకటనను తిరస్కరించుటకు అవకాశం లేకుండెను. అంతేగాకా ప్రజలు తొండోపతండాలుగా ముసైల్మా వద్దకు వచ్చి బైఅత్ చేయడం ప్రారంభించారు. (హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి ముహమ్మద్ హుస్సైన్ హైకల్ (అనువాదం) పుట 187–188)( తారీఖే ఇబ్నే ఖుల్దూన్ సంపుటి 2, పుట 437–438, ఖబర్ ముస్లిమతు వల్ యమామ, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2016)

ముసైల్మా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వైపు ఒక లేఖ వ్రాసి పంపాడు. ఆ లేఖ ఈ విధముగా ఉన్నది. అల్లాహ్ ప్రవక్త ముసైల్మా వైపు నుండి ముహమ్మద్ రసూలుల్లాహ్ కు వ్రాయునదేమనగా, అమ్మా బఅదు. సగం భూభాగం మాకు, నగం భూభాగం ఖురైషులది. కాని ఖురైష్‌లు మాత్రం న్యాయబద్ధముగా నడుచుకోవడం లేదు.

అందుకు సమాధానముగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ ఒక లేఖ ను పంపారు. బిసిల్లా హిర్రహ్మా నిర్రహీం. ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వైపు నుండి ముసైల్మా కజ్జాబ్ పేరున వ్రాయునది. అమ్మాబాఅదు. నిశ్చయముగా ఈ భూమండలం అల్లాహ్‌కు చెందినది. అతడు తన దాసులలో ఎవరిని కోరుకుంటాడో వారిని ఈ భూమండలానికి వారసులను చేయును. అంతిమ విజయం ధర్మనిష్ఠావరులకే లభించును. మార్గదర్శనంను అనుసరించువారు ఎల్లప్పుడు శ్రేయస్కరంగా ఉంటారు. (ఫతూహుల్ బల్దాన్, లి ఇమామ్ అబుల్ హసన్ అహ్మద్ బిన్ యహయా బిలాజరి, పుట 59–60, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2000)

మరొక కథనములో ఈ విధముగా ఉన్నది. హజ్రత్ హబీబ్ బిన్ జైద్ అన్సారీ రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం లేఖను తీసుకొని ముసైల్మా వద్దకు వెళ్ళారు. వారు ఆ లేఖను ముసైల్మాకు ఇచ్చినప్పుడు అతడు వారితో ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) అల్లాహ్ ప్రవక్త అని నీవు సాక్ష్యమిస్తున్నావా? అని అడిగాడు. అందుకు వారు అవును అని సమాధానం ఇచ్చారు. ఆ తరువాత అతడు నేను అల్లాహ్ ప్రవక్తను అని సాక్ష్యమిస్తున్నావా? అని అడిగాడు. అందుకు వారు నేను చెవిటి వాడిని నాకు ఏమి వినిపించదు అని సమాధానం ఇచ్చారు. వారు మాటను దాట వేయసాగారు. కాని అతడు మాత్రం తాను కూడ ప్రవక్తయే అని అంగీకరింప జేసుకోవాలని ప్రయత్నించసాగాడు. ముసైల్మా పదే పదే ఈ ప్రశ్నను అడుగుతుండేవాడు. వారు రజి కూడ పై విధముగానే సమాధానం ఇచ్చేవారు. హజ్రత్ హబీబ్ రజి అతనికి అనుకూలంగా సమాధానం ఇవ్వని ప్రతిసారి, అతని ఆకాంక్ష మేరకు సమాధానం లభించనప్పుడు అతడు వారి రజి శరీరంలో నుండి ఒక్కొక్క అవయవాన్ని కోసేవాడు. ఇకనైన అవును అని సమాధానం ఇవ్వుము అని హింసించేవాడు. అతడు వారి రజి శరీరంలో ఏదో ఒక భాగాన్ని కోసివేసేవాడు. హజ్రత్ హబీబ్ రజి పర్వతం వలే సహనంను పట్టసాగారు. చివరికి వారి రజిని ఆ దుష్టుడు ముక్కలు ముక్కలుగా కోసివేశాడు. అతని ముందే హజ్రత్ హబీబ్ రజి అమరత్వంతో కూడిన వీరమరణాన్ని పొందారు. (సయ్యదినా అబూబకర్ సిద్దీఖ్ రజి, వ్యక్తిత్వం మరియు వ్యవహారశైలి, సేలాబి, పుట 349)

ముసైల్మా యమామలో తిరుగుబాటు పతాకంను ఎగరవేశాడు.

అతడు కేవలం ప్రవక్తుత్వ ప్రకటన చేయడంతో ఆగకుండా ప్రజలపై దౌర్జన్యం చేయడం కూడ ప్రారంభించాడు. తనను ప్రవక్తగా స్వీకరించని వారితో ఏ విధముగా వ్యవహరించాడో కూడ తెలుస్తుంది. ముసైల్మా యమామలో తిరుగుబాటు పతాకంను ఎగరవేశాడు. అంతేగాకా యమామలో నుండి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి జకాత్ సేకరుడైన సుమామ బిన్ ఉసాల్ రజిను వెళ్ళగొట్టాడు.

(హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ అక్బర్ ముహమ్మద్ హుస్సైన్ హైకల్, అనువాదం షేక్ ముహమ్మద్ అహ్మద్ పానిపత్ పుట 101, ఇల్మ్ వ ఇర్ఫాన్ పబ్లిషర్స్ లాహోర్ 2004)(తారీఖుల్ ఖమీస్ సంపుటి 3, పుట 81, ఖిస్సతు సజాహ్ , దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2009)

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించిన తరువాత హజ్రత్ అబూబకర్ రజి ధర్మభ్రష్టుల ఆగడాలను అణిచివేయడం కోసం నలువైపుల సైన్యాన్ని పంపారు. హజ్రత్ అక్రమా రజి ఆధ్వర్యంలో ఒక సైన్యాన్ని ముసైల్మా వైపు పంపారు. వారికి సహాయం అందించడం కోసం హజ్రత్ షురహ్‌బీల్ బిన్ హసన రజిను వంపించారు. హజ్రత్ అబూబకర్ రజి హజ్రత్ అక్రమా రజికు చేసిన హితోపదేశమేమనగా, షురహ్‌బీల్ చేరుకోవడానికి ముందు ముసైల్మాతో యుద్ధం ప్రారంభించకూడదు. కాని హజ్రత్ అక్రమా రజి తొందరపాటు చర్యతో హజ్రత్ షురహ్‌బీల్ రజి చేరుకోవడానికి ముందే యమామ వారితో యుద్ధంను ప్రారంభించారు. తద్వారా లభించు విజయం తన పేరున నిలుస్తుందని భావించారు. కాని వారు చిక్కులలో చిక్కుకున్నారు. ఫలితముగా వారికి అపజయాన్ని చూడవలసి వచ్చింది. ముసైల్మా సైన్యం చాలా ఎక్కువగా ఉన్నది. హజ్రత్ షురహ్‌బీల్ రజికు ఈ విషయంను గూర్చిన తెలిసిన వెంటనే వారు మార్గంలోనే బస చేశారు. ఆపై హజ్రత్ అక్రమా రజి హజ్రత్ అబూబకర్ రజికు జరిగిన సంఘటనను గూర్చి వివరముగా వ్రాసి పంపగా, హజ్రత్ అబూబకర్ రజి వారికి ఇలా సమాధానం పంపారు. నీ ముఖాన్ని నాకు చూపించకుము. నేను కూడ నీ ముఖాన్ని చూడను. నేను నీకు చేసిన హితోపదేశాన్ని పాటించలేదు. ఇక్కడికి తిరిగి రావద్దు. ప్రజలు పిరికి వారు అవుతారు. నీవు హజ్రత్ హుజైఫా మరయు అర్‌ఫజాల వద్దకు వెళ్ళుము, వారితో కలిసి అమ్మాన్ మరియు మహరా వారితో యుద్ధం చేయుము. మహరా కూడ అరబ్ దేశానికి ఆగ్నేయ దిశలో ఉన్నటు వంటి హిందు మహా సముద్రపు అంచున ఉన్న నగరం. అక్కడి నుండి మీరు మీ సైన్యాన్ని తీసుకొని యమన్ మరియు హజర్ మౌత్ ప్రాంతాలకు కూడ వెళ్ళండి. అక్కడికి చేరుకోని ఇస్లామీయ సైన్యంలో కలిసిపోండి. హజర్ మౌత్ కూడ యమన్‌కు తూర్పు దిశలో ఉన్న ఒక దేశం. ఆ దేశ దక్షణ దిశలో సముద్రపు అంచు కూడ ఉన్నది.

మరొక కథనములో ఈ విధముగా ఉన్నది. హజ్రత్ అబూబకర్ రజి గారి లేఖ పదాలు ఈ విధముగా ఉన్నాయి. గురువు తత్వం పట్ల అవగాహనలేదు, శిష్యరికాని భయపడుతావు. ఏ మాత్రం కూడ నీకు సరైన అవగాహన లేదు. యుద్ధ విధానాలు, పద్ధతులు నీకు తెలియవు, వాటిలో ఎంత నేర్పును నేర్చుకోవాలో అంతగా నేర్చుకోలేదు. నేర్చుకోవడానికి భయపడుతావు. నీవు నాకు కలిసిన రోజున నేను నీతో ఎలా వ్యవహరిస్తానో చూడుము. షురహ్‌బీల్ వచ్చే వరకు నీవు ఎందుకు ఎదురు చూడలేదు.

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్లె ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*


సాబిర్ బుర్ఖా హౌజ్ ఖాదియాన్

SABIR BURQA HOUSE
ALL TYPES OF READYMADE BURQA
ఫోన్ ద్వారా ఆర్డర్లు పంపినచో బుర్ఖాలు
కొరియర్ ద్వారా కూడా పంపబడును
CIVIL LINES ROAD, OPP: FOUR STORY QADIAN
CONTACT NO:98884 45694 (SABIR AHMAD)

వారి సహాయ, సహకారాలతో యుద్ధం చేసినచో బాగుండేది. ఇప్పుడు హుజైఫా వద్దకు చేరుకొని వారికి సహాయం చేయుము.

నీవు ఖలీఫా ఆదేశం పట్ల అవిధేయతను చూపావు. నీకు నీవే గొప్ప గురువును అని భ్రమపడ్డావు. నేర్చుకోవడానికి సిద్ధముగా లేవు. ఇప్పుడు నీవు ఇక నా వద్దకు రావద్దు. నీవు నా ముందు వచ్చినచో నీతో ఎలా వ్యవహరిస్తానో చూడుము. కాని ఇప్పుడు నీవు చేయు పని ఏమిటనగా ముందుగా హుజైఫా వద్దకు చేరుకొని వారికి సహాయంను అందించుము. వారు ఏ యుద్ధాన్ని జయించడానికి వెళ్ళారో వారి కలిసి వారికి సహకరించుము. ఒకవేళ వారికి నీ సహాయం అవసరం లేనిచో అక్కడి నుండి యమన్ మరియు హజర్ మౌత్‌కు వెళ్ళుము. అక్కడ ముహాజిర్ బిన్ ఉమయ్యకు సహాయం అందించుము. హజ్రత్ అబూబకర్ రజి కిందా తెగవారిని ఎదురించుటకు హజ్రత్ ముహాజిర్ బిన్ ఉమయ్యను హజర్ మౌత్‌కు పంపించారు.

(సీరత్ ఖలీఫతుర్రసూలు (స) సయ్యదినా అబూబకర్ సిద్దీఖ్ రజి తాలిబ్ హాషిమి, పుట 204)(ఉర్దూ దాయిరహ్ మాఅరుఫ్ ఇస్లామీయ, సంపుటి 21, పుట 898, మహర పదం) (ఉర్దూ దాయిరా మఅరుప్ ఇస్లామీయ సంపుటి 8, పుట 408, హజర్ మౌత్ )(హజ్రత్ అబూబకర్ రజి ప్రభుత్వ లేఖనం, పుట 24, ప్రచురణ 1960)(తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 257)(అల్ కామిల్ ఫిత్తారీఖ్ లి ఇబ్నే అసీర్ సంపుటి 2, పుట 218–219, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2006)

హజ్రత్ అబూబకర్ రజి హజ్రత్ షురహ్‌బీల్ రజితో రెండవ ఆదేశం వచ్చే వరకు అక్కడే ఎదురుచూడమని ఆదేశించారు. ఆ తరువాత ఖాలిద్ బిన్ వలీద్ రజి యమామకు పంపడానికి ముందు షురహ్‌బీల్ రజి ఈ విధముగా సందేశాన్ని పంపారు. నీ వద్దకు ఖాలిద్ వచ్చును. యమామలో పని ముగించుకున్న తరువాత ఖుజాఅ వైపు బయలు దేరండి. అక్కడ హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజితో కలసి ఖుజాఅ ప్రాంతంలో ఉన్నటు వంటి తిరుగుబాటు దారులను, ఇస్లాంను వ్యతిరేకిస్తున్న వారిని, అట్టి వ్యతిరేకతలో ఉత్సాహంను చూపుతున్నవారిని అణిచివేయండి. (తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 275, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ లిబ్నాన్ 2012)

కేవలం తిరిస్కరించడమే గాకుండా, వ్యతిరేకించడం కూడ ప్రారంభించారు. హజ్రత్ షరహ్‌బీల్ రజి హజ్రత్ అబూబకర్ రజి ఆదేశాలకు భిన్నముగా హజ్రత్ అక్రమా రజి వలే తొందరపాటు చర్యలకు పాల్పడ్డారు. హజ్రత్ ఖాలిద్ రజి చేరుకోవడానికి ముందే వారు ముసైల్మాతో యుద్ధాన్ని ప్రారంభించారు. అలా వారికి కూడ ఓటమిని చూడవలసి వచ్చింది. అందుకు హజ్రత్ ఖాలిద్ రజి వారిని కోపగించుకున్నారు. హజ్రత్ అబూబకర్ రజి హజ్రత్ ఖాలిద్ రజికు సహాయంగా హజ్రత్ సులైత్ రజి ఆధ్వర్యంలో ఇంకా కొంత సైన్యాన్ని పంపించారు. తద్వార వెనుక నుండి కూడ వారికి రక్షణ కల్గును. (కామిల్ ఫిత్తారీఖ్ లి ఇబ్నే అసీర్, సంపుటి 2, పుట 219, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2006)

హజ్రత్ అబూబకర్ రజి హజ్రత్ ఖాలిద్ రజిను ముసైల్మా వైపు పంపారు. ఆపై వారితో కలిసి యుద్ధం చేయడానికి ముహాజిర్లు మరియు అన్సార్‌లతో కూడిన ఒక సైన్యాన్ని పంపించారు. హజ్రత్ అబూబకర్ రజి అన్సార్‌లపై హజ్రత్ సాబిత్ బిన్ ఖైస్ రజి మరియు ముహాజిర్లపై హజ్రత్ అబూ హుజైఫా రజి మరియు జైద్ బిన్ ఖత్తాబ్ రజిను అమీర్‌లుగా నియమించారు. వారిలో ఎన్ని తెగల వారు ఉన్నారో అన్ని తెగలపై వారిలో నుండే ఒకరిని పర్యవేక్షకుడిగా నియమించారు. హజ్రత్ ఖాలిద్ రజి బుతాఅ ప్రాంతానికి చేరుకొని సైన్యం ఆగమనం కోసం ఎదురు చూడసాగారు. బుతాఅ బనూ తైమీమ్ ప్రాంతంలోని ఒక నగరం పేరు. మొత్తానికి వీరు హజ్రత్ ఖాలిద్ రజి వద్దకు చేరుకున్న తరువాత అందరు కలిసి యమామ వైపు బయలుదేరినారు. బనూ హనీఫా ఆ రోజు ఎక్కువ సైన్యాన్ని కల్గియున్నది. వారి సంఖ్య సుమారు 40వేల యుద్ధ వీరులు. యమామ ప్రజలు ముసైల్మాకు తోడుగా ఉన్నవారి సంఖ్య 40వేల మంది.మరొక కథనము మేరకు వారి సైన్యం లక్షకు పైనే ఉన్నది. అందుకు భిన్నముగా చూసినచో ముసల్మానుల సైన్యం కేవలం 10వేలు మాత్రమే. (అల్ బదాయత్ వన్నిహాయతు సంపుటి 3, పుట 267, భాగం 6, దారుల్ కుతుబుల్ ఇల్మియత్) (ఫ్రాంగ్ సీరత్ పుట 58).

మొత్తానికి అక్కడ యుద్ధం ప్రారంభం కాగానే ఆ యుద్ధం కంటే ముందు ముసల్మానులు బనూ హనీఫా తెగ నాయకులను బంధించారు. ఈ క్రమంలో మరొక కథనమేమనగా, ముజాఅ బిన్ మురార బనూ హనీఫా తెగకు చెందిన ప్రధాన నాయకుడు. అతడు తన సైన్యంతో బయటికి రాగా ముసల్మానులు అతనిని అతని సైన్యాన్ని బంధించారు. హజ్రత్ ఖాలిద్ రజి అతని సైనికులను హత్య చేశారు, ముజాఅ ను ప్రాణాలతో ఉంచారు. ఎందుకనగా అతనికి బనూ హనీఫాతో చాలా గౌరవం ఉన్నది. (అల్ కామిల్ ఫి త్తారీఖి లి ఇబ్నే అసీర్, సంపుటి 2, పుట 219–22, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2006)(తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట278, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ 2012)

మరల ఈ విధముగా పేర్కొనబడింది. హజ్రత్ ఖాలిద్ రజి ఆరిజ్ ప్రాంతానికి చేరుకున్న తరువాత వారు 200ల గుర్రపు స్వారి సైనికులను ముందుకు పంపించారు. ఆపై మీకు ఎవరు కనిపించిన వారిని తీసుకొని రాగలరు అని ఆదేశించారు. ఆ గుర్రపు స్వారి సైనికులు బయలుదేరినారు. వారు ముజాఅ బిన్ మురార హన్ఫీ ని మరియు అతనికి సహకరించు 23 తెగల కు చెందిన ముఖ్య వ్యక్తులను బంధించి తీసుకవచ్చారు. వారందరు బనూ నమీర్ తెగకు చెందిన ఒక వ్యక్తిని వెదుకుంటూ బయలుదేరినారు. వారు బయటికి వచ్చారు వారికి ఖాలిద్ రజి వచ్చిన విషయం తెలియదు. మీరు ఎవరు? అని ముసల్మానులు వారిని అడిగారు. అందుకు వారు మేము బనూ హనీఫా తెగకు చెందినవారము అని సమాధానం ఇచ్చారు. అందుకు ముసల్మానులు వారు ముసైల్మా తరుపున బహుశా వారు రాయబారులై ఉండవచ్చును, ఖాలిద్ రజి వద్దకు వెళ్ళుచున్నారని భావించారు. ఉదయం వేళ వారు మరల ఎదురు పడ్డారు. ముసల్మానులు వారిని తీసుకొని హజ్రత్ ఖాలిద్ రజి వద్దకు తీసుక వచ్చారు. హజ్రత్ ఖాలిద్ రజివారిని చూడగానే వారు కూడ వీరు ముసైల్మా రాయబారులు అని భావించారు. ఈ క్రమంలోనే వారు రజి వారిని ఓ బనూ హనీఫా ప్రజలారా! మీ నాయకుడు ముసైల్మా గురించి ఏమి చెప్పదలుచుకున్నారు. అని అడిగి తెలుసుకోగా, అందుకు వారు అతడు అల్లాహ్ ప్రవక్త అని మేము సాక్ష్యమిస్తున్నాము అని అన్నారు. హజ్రత్ ఖాలిద్ రజి ముజాఅ తో నీవు ఏమి చెప్పదల్చుకున్నావు? అని అడుగగా, అతడు సమాధానంగా దేవుని ప్రమాణం! నేను బనూ నుమైర్‌కు చెందిన ఒక వ్యక్తిని వెదుకుంటూ బయలుదేరినాను. అతడు మా తెగవారిని హత్య చేశాడు. పైగా నేను ముసైల్మా సామిప్యులలోని వాడను కాను. మొత్తానికి అతడు ఆ సమయంలో భయం వలన లేదా మరేదైన కారణం వలన గాని మాటమార్చినాడు. అంతేగాక నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి వచ్చాను, ఇస్లాంను స్వీకరించాను, నేటికి కూడ నేను ఆ స్థితిలోనే ఉన్నాను అని సమాధానం ఇచ్చాడు. ఆ తరువాత ఇతరులను తీసుకరావడం జరిగింది. హజ్రత్ ఖాలిద్ రజి వారందరిని హత్యచేయించారు. చివరిలో సారియా బిన్ ముసైల్మా బిన్ ఆమిర్ మిగిలిపోయాడు. అతడు ఈ విధముగా అన్నాడు. ఓ ఖాలిద్! ఒకవేళ నీవు యమామ ప్రజల విషయంలో ఏదైన మంచిని గాని, చెడును గాని కోరుకున్నచో నీవు ముజాఅను ప్రాణాలతో ఉంచుము. ఎందుకనగా ఇతడు యుద్ధంలోను , యుద్ధం తరువాత మీకు సహాయకుడుగా నిలుచును. పైగా ముజాఅ ఒక నాయకుడు కూడ. ఖాలిద్ రజికు సారియా సలహా నచ్చింది. ఫలితముగా వారు రజి సారియాను కూడ ప్రాణాలతో ఉంచారు. వారు రజి సారియాను హత్య చేయలేదు. వారి ఇరువురిని ఇనుప భేడీలతో బంధించండి అని ఆదేశించారు. వారు రజి ముజాఅకు పిలిపించినప్పుడు కూడ అతడు భేడీలతోనే వచ్చేవాడు. అతనితో మాట్లాడేవారు. కాని ముజాఅ మాత్రం తనను హజ్రత్ ఖాలిద్ రజి హత్య చేయును అని భయపడేవాడు. వారు ఇరువురు మాట్లాడుకుంటున్న సమయంలోనే ముజాఅ వారి రజితో ఇలా అన్నాడు. ఓ ఇబ్నే ముఘీరహ్! (ఇది ఖాలిద్ బిన్ వలీద్ రజి బిరుదు) నేను ముసల్మానుడిని. అల్లాహ్ ప్రమాణం! నేను అవిశ్వాసుడిని కాదు. నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి వచ్చాను. హుజూర్ (స) బైఅత్ చేసి ముసల్మానుడిగా తిరిగి వచ్చాను. ఇప్పుడు నేను యుద్ధం చేయడానికి రాలేదు అని అన్నాడు. ఆ తరువాత నేను నుమైరీకి చెందిన వ్యక్తి కోసం వెదుకుతూ వచ్చాను అని మరల చెప్పాడు. హజ్రత్ ఖాలిద్ రజి ఇలా అన్నారు. హత్య చేయడం లేదా ప్రాణాలతో వదిలి పెట్టడం మధ్యలో కొంత సమయం ఉన్నది. అనగా ఖైదీ జీవితం. అల్లాహ్ కోరుకున్న విధముగా ఈ యుద్ధంలో అతడు తీర్మాణం చేయును. ఆ తరువాత వారు రజి మాలిక్ బిన్ నువైరహను హత్యచేసిన తరువాత చేసుకున్న భార్యకు ముజాఅను అప్పగించారు. ఇతడు ఖైదీగా ఉన్నా కూడ ఇతనిని బాగుగా చేసుకోండి అని ఆదేశించారు. అప్పుడు ముజాఅ శత్రువుల స్థావరాలను గూర్చి, ఇతర సమాచారం సేకరించడం కోసం హజ్రత్ ఖాలిద్ రజి తనను ఖైదీ చేస్తున్నాడని గ్రహించాడు. ఆ తరుణంలో ఇలా అన్నాడు. నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి వచ్చిన విషయం, మీ ఇస్లాంను స్వీకరిస్తూ బైఅత్ చేసిన విషయం మీకు తెలుసునా?. పదే పదే ఈ మాటలను పలుకసాగాడు. అక్కడి నుండి నేను నా జాతి వైపు తిరిగి వచ్చాను, నేడు కూడ నేను ఆ స్థితిలోనే ఉన్నాను. కాని తరువాత జరిగిన సంఘటనలను చూసినచో అతడు చెప్పినవన్ని అబద్ధాలని అర్థమవుతుంది. నిన్నటి స్థితిలోనే నేను నేడు కూడ ఉన్నాను అని అనేవాడు. (అల్ ఇక్తిఫా బిమా తజ్‌మునా మిన్ ముఘాజి రసూలుల్లాహ్ వ సలాసతు ఖులాఫాఅ భాగం 2, పుట 119–120, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ హిజ్రి 1420)

99633 83271 Pro. SK.Sultan 97014 62176
Oxygen Nursery
All kind of Plants are Available.
➤ Rajahmundry
➤ Kadiyapu lanka, E.G.dist.
➤ Andhra Pradesh 533126.
➤ #email. oxygennursery786@gmail.com
Love for All...Hatred for None

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

ముజాఅ బృంద వ్యవహారాన్ని చూసిన తరువాత హజ్రత్ ఖాలిద్ రజి యమామకు బయలుదేరినారు.

వారి వస్తున్న సమాచారంను తెలుసుకొని ముసైల్మా తన తెగవారైన బనూ హనీఫాతో పాటు యుద్ధం చేయడానికి బయలు దేరినాడు. అక్రబా ప్రాంతానికి చేరుకొని బస చేశాడు. ఈ ప్రాంతం కూడ యమామ సరిహద్దులోని పచ్చదనంతో నిండిన పంట పొలాల ముందు ఉన్నది. ఖాలిద్ రజి ఒక పటిష్టమైన కార్యాచరణను సిద్ధం చేశారు. వారు రజి శత్రువులను ఎన్నడకూడ బలహీనులని భావించలేదు. యుద్ధ మైదానంలో ఎల్లప్పుడు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు మరియు తగిన జాగ్రతలను పాటిస్తూ ఉండేవారు. అకస్మత్తుగా శత్రువులు దాడి చేయకుండా, మరేలాంటి ఎత్తుగడ వేయకుండా చూసుకునేవారు. వారిని గూర్చి చెప్పుకునే విషయమేమనగా, వారు నిద్రించేవారు కాదు. ఇతరులను నిద్రపుచ్చేవారు. అన్ని రకాల ఏర్పాట్లతో రాత్రిని గడిపేవారు. శత్రువుల ఏ విషయం కూడ వారికి తెలియకుండా ఉండేది కాదు. సైన్యాన్ని క్రమబద్ధీకరిస్తున్నప్పుడు సమీపంలో ఉండేవారు. ఈ యుద్ధంలో పతాకంను హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ హఫస్ బిన్ ఘానిమ్ పట్టుకున్నారు. ఆ తరువాత ఈ పతాకం హజ్రత్ సాలిం మౌలా అబూ హుజైఫా చేతికి మారిపోయింది. హజ్రత్ ఖాలిద్ రజి ఈ యుద్ధంలో హజ్రత్ షురహ్‌బీల్ బిన్ హసన రజిను ముందుకు పంపించారు. ఆపై ఇస్లామీయ సైన్యాన్ని 5 భాగాలలో పంపకంచేశారు. ముందు సైన్యంనకు హజ్రత్ ఖాలిద్ మఖ్జామీ, కుడి సైన్యానికి హజ్రత్ అబూ హుజైఫా ఎడమ సైన్యానికి హజ్రత్ షజాఅ, మరియు మధ్య సైన్యానికి హజ్రద్ జైద్ బిన్ ఖత్తాబ్, గుర్రపు సైన్యానికి ఉసామా బిన్ జైద్ లను నాయకులుగా నియమించారు. ఒంటెల సైన్యాన్ని వెనుకాల నియమించారు. వాటిపై గుడారాలు, మహిళలు ఉన్నారు. యుద్దానికి ముందు ఇది సైనిక క్రమబద్ధీకరణ. (సయ్యదినా అబూబకర్ సిద్ధీఖ్ రజి వ్యక్తిత్వం మరియు వ్యవహార శైలీ, డాక్టర్ అలీ ముహమ్మద్ సెలాబి, పుట 357-358)

మరోవైపు ముసైల్మా కజ్జాబ్ సైన్యం కూడ సిద్ధముగా ఉన్నది. ముసైల్మా కుమారుడు షరహ్‌బీల్ తన తెగవారితో ఇలా అన్నాడు. ఓ బనూ హనీఫా! ఈ రోజు మీ పౌరుషాన్ని ప్రదర్శించే రోజు. ఒకవేళ ఈ రోజు మీరు ఓడిపోయినచో మీ భార్యలు బానిసరాల్లుగా మారిపోతారు. వివాహం చేసుకోకుండానే వారి నుండి ప్రయోజనాన్ని పొందుతారు. కావున ఈ రోజు మీరు మీ గౌరవమర్యాదలను కాపాడుకోవడం కోసం పూర్తి స్థాయిలో మీ ప్రతాపాన్ని చూపించండి. మీ స్త్రీలను మీరు కాపాడుకోండి. (తారీఖే తిబ్రి, లి అబీ జాఅఫర్ ముహమ్మద్ బిన్ అత్తిబ్రి, సంపుటి 2, పుట జికర్ బఖియత్యతు ఖబరు ముసైల్మా కజ్జాబ్ వ ఖౌమహు మిన్ అహ్‌లిల్ యమామ, పుట 278, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2012)

మొత్తానికి ఆ తరువాత భీకర యుద్ధం జరిగింది. అలాంటి భీకర యుద్దాన్ని ముసల్మానులు అంతకు ముందు ఎన్నడు చూడలేదు. ముసల్మానులు వెనుకకు జరగసాగారు. ఇక్కడ కూడ వెనుకకు తగ్గవలసి వచ్చింది. ముజాఅను విడిపించుకోవడం కోసం బనూ హనీఫా ప్రజలు ముందుకు వచ్చారు. హజ్రత్ ఖాలిద్ రజి గుడారంను ముట్టడించుటకు ప్రయత్నించారు. హజ్రత్ ఖాలిద్ రజి అంతకు ముందే తమ గుడారమును విడిచిపెట్టారు. కావున వారు హజ్రత్ ఖాలిద్ రజి శ్రీమతి వద్ద బంధీగా ఉన్న ముజాఅ వరకు చేరుకోగలిగారు. ఆ దుష్టులు ఖాలిద్ రజి శ్రీమతిని హత్య చేయాలని చూశారు కాని ముజాఅ వారిని అడ్డుకున్నాడు. ఆపై నేను ఆమేకు అభయాన్ని ఇస్తున్నట్లుగా ప్రకటించాడు. అందువలన వారు ఖాలిద్ రజి శ్రీమతిని వదిలి వేశారు. ముజాఅ వారితో మీరు పురుషులపై దాడులు చేయండి అని అన్నాడు. ఒకవైపు అతడు తాను ముసల్మానుడిని అని ప్రకటించుకున్నాడు. ఇప్పుడు అతడు తన తెగవారితో మీరు పురుషులపై దాడులు చేయండి అని సలహా ఇచ్చాడు. ఫలితముగా వారు గుడారాలన్నింటిని కోసివేశారు. (అల్ కామిల్ ఫిత్తారీఖ్ లి ఇబ్నే అసీర్ జికర్ ముసైల్మా వ అ అహ్‌లుల్ యమామ సంపుటి 2, పుట 221, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003)

ఇస్లామీయ సైన్యం వెనుకడుగు వేసిన కూడ హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి పట్టుదల, నిలకడ, వీరత్వం, కార్యదీక్ష్యత ఏ మాత్రం చెక్కు చెదరలేదు. వారు ఏ క్షణం కూడ ఓటమిని గూర్చి పట్టించుకోలేదు. హజ్రత్ ఖాలిద్ రజి గట్టిగా తన సైన్యాన్ని పిలుస్తూ ఇలా అన్నారు. ఓ ముసల్మానులారా!. విడి విడిగా యుద్ధం చేయండి. అనగా తెగల వారిగా పోరాడండి. ఇలా వేరు వేరుగానే శత్రువులతో యుద్ధాన్ని కొనసాగించండి. తద్వారా ఏ తెగవారు ఎక్కువ విరోచితముగా, ఎక్కువ వీరత్వంతో యుద్ధం చేశారో తెలుస్తుంది అని అన్నారు. ఈ ప్రకటన యొక్క సారాంశమేమనగా, ప్రతి తెగవారు తమ తెగ యొక్క పతాకం క్రింద పోరాటం చేయడం. ఇలా వారు రజి ప్రతి తెగలోను ఒక నూతన ఉత్సాహాన్ని నింపారు. వారిలో తమ ప్రత్యేకతను, వీరత్వాన్ని ప్రదర్శించుటకు ఒక నూతన ఆకాంక్షను, మరియు పోటి తత్వాన్ని నింపారు. (హజ్రత్ అబూబకర్ సిద్ధీఖ్ రజి ముహమ్మద్ హుస్సైన్ హైకల్,(అనువాదం) పుట 195-196)

ముసల్మానులు కూడ పరస్పరం ప్రోత్సహించుకోసాగారు, ఈ ఆంశంను గూర్చిన మరిన్ని వివరాలు ఈ విధముగా ఉన్నాయి. హజ్రత్ సాబిత్ బిన్ ఖైస్ రజి ఇలా పిలుపునిచ్చారు. ఓ ముసల్మానులారా! మీరు మీ అంతట మీరుగా అలవర్చుకున్న ఆ అలవాటు ఎంత చెడ్డదో చూడండి. ఒకవేళ సులువుగా పొందడాన్ని అలవర్చుకున్నచో ఇది చాలా చెడ్డ అలవాటు. ఆపై అనుచర వర్గీయులు కూడ ఒకరు మరొకరిని యుద్ధానికి ఉత్సాహాపరుస్తూ ఇలా పిలుపునిచ్చుకున్నారు. ఓ బఖ్రాహ్ అధ్యాయపు ప్రజలారా! ఈ రోజు మీ మంత్రం పనిచేయలేదా!. ఆ తరువాత హజ్రత్ సాబిత్‌బిన్ ఖైస్ రజి తమ సగం మోకాళ్ళ వరకు గుంత తీసుకొని ఆ గుంతలోకి దిగి తనను తాను పూడ్చుకున్నారు. వారి రజి వద్దనే అన్సార్‌ల పతాకం ఉన్నది. అలా వారు తమను తాము పూడ్చుకున్నారు. అరబ్ సాంప్రదాయం ప్రకారం మృతి చెందిన తరువాత ఇతరులు మృతినితో చేయునట్టి పనిని స్వయముగా వారే చేసుకున్నారు. సగం వరకు భూమిలో నాటుకున్నారు. ఒక విధముగా తాను మరణించుటకు సిద్ధముగా ఉన్నానని చెప్పుకోవడం. హనూత్ అనగా కొన్ని సుగంధ ద్రవ్యాల కలయిక. ఆ పౌండర్‌ను మృతునికి స్నానం చేయించిన తరువాత శరీరంపై వ్రాస్తుంటారు. లేదా మృతదేహం తొందరగా కుళ్ళిపోకుండా ఉండడం కోసం శవానికి పూయునట్టి మందులై ఉండవచ్చును. మొత్తానికి కథములో ఇలా గలదు. వారు శవ వస్త్రమును కూడ ధరించారు. ఆపై శత్రువులతో పోరాడుతూనే ఉన్నారు. చివరికి వీరమరణం పొందారు. (అల్ బదాయతు వన్నిహాయతు సంపుటి 3 భాగం 6, పుట 320, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 20010( ఫిరోజుల్లుఘాత్ ఉర్దూ, పుట 609, హనూత్ అనే పదం)

ఈ యుద్దాన్ని గూర్చిన వివరణ ఇంకా ఉన్నది. ఇన్షా అల్లాహ్ తరువాత ప్రస్తావించుతాను.

ఇప్పుడు నేను కొంత మంది మృతులను గూర్చి ప్రస్తావించెదను. అందరి కంటే ముందుగా ప్రస్తావించబడు వారు అబ్దుస్సలాం గారు తండ్రి మాస్టర్ మునవ్వర్ అహ్మద్ గారు సదర్ జమాఅత్ ఈల్ ప్లాట్ ఓకాడ. వీరు కొన్ని రోజుల క్రితం అనగా 17 మే రోజున అమరులైనారు. వీరి వయస్సు 35 సంవత్సరాలు. ఒక అహ్మదియ్య శత్రువు చురకత్తితో దాడి చేసి వీరిని హత్య చేశారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వివరాలను చూసినచో అబ్దుస్సలాం గారు తన ఇద్దరు చిన్న పిల్లలను 6 సంవత్సరాల వయస్సు ఉన్నటు వంటి ఖమరుల్ ఇస్లాం మరియు నాలుగున్నర సంవత్సరాలు ఉన్నటు వంటి బదరుల్ ఇస్లాంలను తీసుకొని ఏదో పని మీద ఇంటి నుండి బయటికి వెళ్ళుచున్నారు. ఒక విధముగా చూసినచో వారిని పిలిపించడం జరిగింది. ఈ క్రమంలోనే ఒక దుష్టుడు వెనుక నుండి వారిపై దాడి చేయగా వారు అమరులైనారు. మొత్తానికి వీరు ఇంటి నుండి బయలు దేరుచుండగా అహ్మదియ్యత్‌కు బద్ధ శత్రువు అయినా హాఫిజ్ అలీ రజా అర్ఫ్ హుస్సేన్ యొక్క పనివాడు వీరిని వెంబడించాడు. ఆపై చురకత్తితో దాడి చేశాడు. సాయంత్రం వేళ. దాడి వలన అబ్దుస్సలాం గాయాలను తట్టుకోలేక పోయారు. తన ఇద్దరు చిన్న పిల్లల కన్నుల ముందే ప్రాణాలను విడిచారు. వారిపై ముందుగా వెనుక నుండి దాడి చేశాడు. వారి కిడ్నీలపై దాడి చేశాడు, ఆ తరువాత వారి ప్రేగులపై దాడి చేశాడు, ఆ తరువాత గుండెపై దాడి చేశాడు. మొత్తానికి వీరు అక్కడే వీరమరణం పొందారు. నెరస్థుడు అక్కడి నుండి పారిపోయాడు. వీరు స్వర్గాన్ని పొందాలనే ఆశతో అహ్మదీయులను హత్య చేస్తున్నారు. హంతకుడు ప్రాంతీయ మదర్సా జామిఅ ఉమీనియా ఫరీదియా ఈల్‌ప్లాట్ ఉకాడా జిల్లాకు చెందిన విద్యార్థి. ఈ ఘటన కంటే రెండు రోజుల ముందే అతడు ఈ మదర్సా నుండి హిఫ్జ్ కోర్స్‌ను పూర్తి చేసి బయటికి వచ్చాడు. మదర్సాలో నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో ఆ మదర్సా నిర్వాహకుడైన మౌల్వీ తన ఉపన్యాసంలో అహ్మదియ్య జమాఅత్‌కు వ్యతిరేకముగా మీరందరు పని చేయాలని ఎంతో ఉద్రేక పూర్వకమైన ప్రసంగం చేశాడు. చాలా తీవ్రముగా వ్యవహరించాలని సూచించాడు. మొత్తానికి వీడ్కోలు సమావేశం కొనసాగింది. హిఫ్జ్ తరగతులది. కాని ఏ మార్గం ద్వారా వీరు ప్రజలకు స్వర్గాన్ని ఇప్పించాలని చూస్తున్నారో ఆ మార్గం ద్వారా వారు స్వయముగా నరకానికి వెళ్ళు దారులను వెతుకుంటున్నారు. ప్రజలను కూడ నరకానికి పంపాలని చూస్తున్నారు.

మృతుని కుటుంబంలో అహ్మదియ్యత్ అమరుడి ముత్తాత హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరులైన హజ్రత్ నబీ భక్ష్ రజి గారి ద్వారా వ్యాపించినది. ఈ అనుచరుడు హొూషియార్ పూర్ జిల్లాలోని పంబియా ప్రాంతానికి చెందినవారు. అమరుడి తాతా గారైన ముకర్రం ముహమ్మద్ సిద్ధీఖ్ గారు జన్మత: అహ్మదీయులు. పాకిస్తాన్ ఏర్పడిన తరువాత వీరు ఉకాడా జిల్లాకు వలస వచ్చారు. అమరుడు 10వ తరగతి వరకు సెకండ్రి స్కూల్‌లోనే విద్యను అభ్యసించారు. ఆ తరువాత వ్యవసాయం చేస్తున్నారు. వఖ్ఫే నౌ శుభప్రదమైన తహ్‌రీక్‌లో కూడ ఉన్నారు. వారి తల్లి గారు ఇలా తెలిపారు. నీవు వఖ్ఫే నౌలో ఉన్నావు. నీతో పాటు వఖ్ఫే నౌలో ఉన్నటు వంటి నీ ఇద్దరు సోదరులు ముబల్లిఘ్‌గా సేవలందిస్తున్నారు. కాని నీవు ముబల్లిఘ్‌గా సేవలందించడం లేదు ఎందుకు? అని అడిగితే అమరుడు మాత్రం నేను ఆ ఇరువురికి సేవలందిస్తున్నాను. నేను చేస్తున్న ఈ సేవను కూడ అల్లాహ్ తాలా స్వీకరించునని భావిస్తున్నాను అని సమాధానం ఇచ్చేవారు. ఎందుకనగా వారి కుటుంబంతో పాటు ఇతర కుటుంబ సభ్యుల ఆధారం కూడ ఆ వ్యవసాయంపై నే ఉన్నది. అందుకే వారి కోసం పని చేస్తున్నాను. వీరు కుటుంబాన్ని, అన్ని పనులను వ్యవసాయంపైనే ఆధారపడి నెట్టుకొస్తున్నారు. ఆర్థిక పరంగా అందరిని చింతన లేకుండా చేశారు. ప్రస్తుతం వరకు వారు ఖాయిద్ ఖుద్దాముల్ అహ్మదియ్య గా సేవలందించు భాగ్యాన్ని పొందుచుండేవారు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వారు వసియ్యత్ కూడ చేశారు. అందరితో కలసి మెలసిగా ఉండేవారు. ఎవరిని కలిసినా కూడ తన వారే అనే భావనను కల్గించేవారు. అతనితో పరిచయం ఉన్నటు వంటి అహ్మదీయేతర మిత్రులు కూడ వారిపై దౌర్జ్యనం చేశారని చెప్పుకొచ్చారు. కాని ఉగ్రస్వభావం గల ముల్లాల ముందు మాట్లాడుటకు

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 7. Thursday, 21 JUL 2022 Issue No. 29.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 11/- ) (WEIGHT: 20-50, grms / issue)

ఎవరికి ధైర్యం లేదు. పాకిస్తాన్‌లో మంచి తనం పూర్తిగా మూగపోయింది.

మొత్తానికి మృతుని గూర్చి వారి సోదరులు, బంధువులు అందరు ఒకే విషయాన్ని వ్రాసారు. ఖిలాఫత్ పట్ల అమితమైన ప్రేమ. వ్యత్యాసం లేకుండా అహ్మదీయులలో మరియు అహ్మదీయేతర ముసల్మానులలో పేదవారికి ఎవరికి తెలియకుండా సహాయం చేసేవారు. ఆతిథ్య స్వభావం అధికంగా ఉండేది. ప్రత్యేకించి కేంద్రీయ ఆతిథులకు ఆతిథ్యమిచ్చుటకు ఎల్లప్పుడు ముందుండేవారు. వారి బందువులు కూడ ఈ విషయాన్నే వ్రాసారు. ఎంతో ధైర్యవంతులు. వారి కుటుంబంలో ధైర్యవంతుడిగా పేరు గాంచారు. గతంలో కూడ అమరుడిని పండుగల సమయంలో వ్యతిరేకులు చిత్రహింసలకు గురి చేసేవారు. మొత్తానికి అల్లాహ్ తాలా వారిని ఆ సమయంలో కాపాడుతూ వచ్చాడు. కాని ఈసారి మాత్రం వారి మరణం తథ్యమై ఉండెను.

అమరుడు తమ జ్ఞాపకార్థంగా తండ్రి ముకర్రం మాస్టర్ మునవ్వర్ గారు, ఉకాడా జిల్లాలోని ఈలా ప్లాట్ జమాఅత్ సదర్‌గా ఉన్నారు. తల్లి శంషాద్ కౌసర్ గారితో పాటు అమరుని భార్య పర్జాన అరామ్, ముగ్గురు చిన్న పిల్లలు ఖమరుల్ ఇస్లాం, 6 సంవత్సరాలు, బదరుల్ ఇస్లాం నాలుగున్నర సంవత్సరాలు, 18 నెలల కుమార్తే సహ్‌రను వదిలి వెళ్ళారు. అమరునికి నలుగురు సోదరులు ఉన్నారు. వారిలో ఒకరు జహూర్ ఇలాహి తౌఖీర్ గారు రిసర్చ్ సెల్‌లో మురబ్బి సిల్‌సిలాగా సేవలందిస్తున్నారు. హాఫిజ్ అన్వర్ అహ్మద్ గారు కూడ మురబ్బి సిల్‌సిలా. వీరు ప్రస్తుతం పాకిస్తాన్‌లో ఉన్నారు. వీరు కాకుండా మరో ఇద్దరు సోదరులు ఒకరు లండన్‌లో మరొకరు రబ్వాలో ఉన్నారు. అమరునికి ముగ్గురు సోదరీమణులు కూడ ఉన్నారు. వారి ఒక సోదరి యుకేలోని మాంచస్టర్‌లో ఉన్నటు వంటి జీషాన్ ఖాలిద్ గారి శ్రీమతి. రెండవ సోదరి కువైట్‌లో ఉన్నారు, మూడవ సోదరి లండన్‌లో ఉన్నారు. అల్లాహ్ తాలా అమరుని స్థాయిని అంతస్తును పెంచుగాకా, జన్నతుల్ పిర్దౌస్‌లో ఉన్నత స్థాయిని అందించుగాకా!. అమరుని పసి పిల్లలకు , శ్రీమతికి, తల్లిదండ్రులకు మరియు ఇతర కుటుంబ సభ్యులకు కూడ అల్లాహ్‌యే సంరక్షకుడిగా నిలుచుగాకా!. పసి పిల్లల ముందు వారి తండ్రిని హత్య చేశారు, వారి మనస్సు ఎంతగా గాయపడిందో. ఎలాంటి భావాలకు లోనైయ్యారో అల్లాహ్‌కే తెలుసును. ఆరు సంవత్సరాల వయస్సులో ఉన్న పెద్ద కుమారుడి ముందు ఈ ఘటన జరిగినందున ఇప్పటికి ఆ బాలుడు మౌనంగానే ఉన్నట్లు తెలిపారు. అల్లాహ్ తాలాయే వారికి సహనంను, ఓర్పును మనశ్శాంతిని ప్రసాదించుగాకా!. అల్లాహ్ తాలాయే ఆ పిల్లలను కాపాడుగాకా!. శత్రువులను వారి పతానికి చేర్చుగాకా!.

రెండవ ప్రస్తావన జుల్ఫుఖార్ అహ్మద్ తండ్రి షేక్ సయీదుల్లాహ్ ఫైసలాబాద్ గారు. కొన్ని రోజుల క్రితం వీరు ఆజిర్ బాయిజాన్ వెళ్ళారు. అక్కడ వీరికి గుండేపోటు రావడం వలన 36 సంవత్సరాల వయస్సులో హొటల్‌లోనే మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వీరి వంశంలో అహ్మదియ్యత్ వీరి ముత్తాత గారైన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరులు హజ్రత్ షేక్ రహ్మతుల్లాహ్ గారి ద్వారా వ్యాపించింది. హజ్రత్ షేక్ జండా గారు కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరుని కుమారుడే. హజ్రత్ షేక్ రహ్మతుల్లాహ్ గారికి మస్జిద్ ముబారక్ ఖాదియాన్ ప్రక్కన చిన్న పాటి పచారి కొట్టు ఉండేది. బైఅత్ చేసిన తరువాత వీరు ఖాదియాన్‌కు సమీపంలో ఉన్నటు వంటి తుఖుల్ వాలా నుండి ప్రస్థానం చేసి ఖాదియాన్‌కు వచ్చారు.

ఒకసారి ఎవరో ఒకరు హజ్రత్ మౌలాన నూరొద్దీన్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఖలీఫ అవ్వల్ గారి వద్ద ఫిర్యాదు రంగులో ఇలా అన్నారు. మస్జిద్ ప్రక్కనే దుకాణం ఉండకూడదు. హజ్రత్ మౌల్వీ సాహెబ్ గారు రజి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారితో ఈ విషయాన్ని గూర్చి చెప్పారు. అందుకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు వీరు అస్‌హాబే సుఫ్ఫాలాంటి వారు అని సమాధానం ఇచ్చారు. (అస్‌హాబే అహ్మదియ్యత్, సంపుటి 10, పుట 187–189)

ఆ అస్‌హాబే సుఫ్ఫాలకు అల్లాహ్ తాలా తరువాత కాలంలో అన్ని రకాల సౌకర్యాలను కల్పించాడు. వారి వంశస్తులకు కూడ అనుగ్రహించాడు. మృతుడు 2005లో మాంచస్టర్ విశ్వవిద్యాలయం నుండి టెక్స్‌టైల్ రంగంలో బి, ఎస్, సి ఆనర్స్ డిగ్రిని పొందారు. ఆ తరువాత వారు కుటుంబ పరంగా వస్తున్న వృత్తిని కొనసాగించసాగారు. ప్రాపంచిక పరంగా ఎంతో అభివృద్ధి సాదించినప్పటికి చాలా వినయంతో , విధేయతతో నడుచుకునేవారు. అన్ని వర్గాల వారిని కలిసేవారు, ప్రతి ఒక్కరితో ఎంతో గౌరవంగా, మర్యాదగా వ్యహరించేవారు, తమ మిత్రులతో, సోదరులతో ఒకే విధముగా వ్యవహరించేవారు. ఉద్యోగుల అవసరాలను కూడ దృష్టియందుంచుకునేవారు. వారిపై చాలా సానుభూతిని చూపించేవారు. దానధర్మాలు ఎక్కువగా చేసేవారు. పైగా ఆసుపత్రి వంటి పుణ్యకార్యాలలో కూడ ఎల్లప్పుడు ముందుండేవారు. జమాఅత్ చందాలలో కూడ ఎల్లప్పుడు ముందుండేవారు. ఒక విధముగా చూసినచో నా చందాను తీసుకోండి, ఏయే చందాల ఖాతాలు ఉన్నాయో వాటి పేరు మీద కూడ చందాలు తీసుకోండి అని సెక్రటరి మాల్‌కు వీరే గుర్తు చేస్తుండేవారు. హ్యూమానిటి ఫస్ట్‌కు చెందిన ప్రాజెక్ట్‌లో కూడ వీరు ఎక్కువ శాతం చందాలను చెల్లించేవారు. ప్రజలకు ఇళ్ళను నిర్మించి కూడ ఇచ్చారు. పేదవారి వివాహాలు కూడ చేయించారు. ఎవరినైన కలిసినచో వారి నుండి మంచి తనాన్ని నేర్చుకోవడానికి ప్రయత్నించేవారు. వాటిని తమ జీవితంలో కూడ ఆచరించుటకు ప్రయత్నించేవారు. రమజాన్ మాసంలో ప్రత్యేకించి సేవా కార్యక్రమాలను చేపట్టేవారు. మృతుడు మరియు వారి తల్లి దండ్రుల తరుపున బెలీజ్‌లో ఒక మస్జిద్‌ను నిర్మించారు. చాలా పెద్ద ప్రాజెక్ట్. అక్కడ అల్లాహ్ తాలా అనుగ్రహం వలన చాలా పెద్ద అందమైన మస్జిద్‌ను నిర్మించారు. వారిని గూర్చి ఇలా వ్రాసారు. నమాజ్‌ల కోసం పనిని ఆపి మస్జిద్‌కు వచ్చేవారు. ఖుర్ఆన్‌కరీం పారాయణం చేసేవారు. తమ జీవితాన్ని వారు క్రమంగా రెగ్యులేట్ చేసుకున్నారు. మస్జిద్‌లపై ఆంక్షలు విధించినప్పుడు వారు ఇంట్లోనే సామూహికముగా నమాజ్‌లు సల్పేవారు. కొంత కాలం మలేషియాకు కూడ వెళ్ళారు. అక్కడ జమాఅత్ మస్జిద్‌పై పోలీస్‌లు దాడి చేసి జమాఅత్ సభ్యులను పట్టుకున్నప్పుడు వీరిని కూడ పట్టుకొని స్టేషన్‌లో ఉంచారు. అలా కొంత సమయం వరకు దైవ మార్గపు ఖైదీ భాగ్యాన్ని పొందారు. మృతుని జ్ఞాపకార్థం వారి శ్రీమతి, ఇద్దరు పిల్లలు, తల్లిదండ్రులు 5గురు సోదరులు, ఒక సోదరి ఉన్నారు. వారి తల్లి ఆసిఫా సయీద్ గారు ఫైసలాబాద్ జిల్లా సదర్ లజ్నాగా కొనసాగుచున్నారు. అల్లాహ్ తాలా వారందరికి సహనంను ఓర్పును అనుగ్రహించుగాకా!.

డాక్టర్ హామిద్ మహ్‌మూద్ గారు వీరిని గూర్చి ఈవిధముగా వ్రాసారు: అహ్మదియ్యత్ మరియు ప్రత్యేకించి ఖిలాఫత్ పట్ల వీరికి చాలా ప్రేమాభిమానాలు ఉండేవి. తమ సామాజిక మరియు రాజకీయ అనుబంధాల ద్వారా ప్రజలకు సహాయం చేయుటకు ప్రయత్నించేవారు. సహాయం ఆశించువారికి తప్పకుండా సహాయం చేయడాన్ని తన బాధ్యతగా భావించేవారు. ఎవరైన బాధలో, దుఖములో ఉన్నట్లైతే ఎవరికి తెలియకుండ వారికి సహాయంను చేసేవారు. ఎంతో చాటుగా, ఎవరికి తెలియకుండా సహాయం చేయుటకు ప్రయత్నించేవారు. (6వ పేజిలో చదవండి)

డాక్టర్ మసూవూదుల్ హసన్ నూరి గారు ఇలా వ్రాసారు: జుల్ఫిఖార్ గారు చాలా పుణ్యాత్ములు, స్వచ్ఛమైన యువ అహ్మదీయుడు. వారితో నాకు పరిచయం ఏర్పడిన నాటి నుండి చూస్తున్నాను, వారి సద్గుణాలను గూర్చి తెలుసుకున్నాను. హ్యూమానిటి ఫస్ట్ లో ఎక్కువగా ఆర్థిక సహాయం చేసేవారు. త్యాగస్ఫూర్తి, దయా గుణంల ప్రామాణికం చాలా ఉన్నతముగా ఉన్నాయి. లక్షల రూపాయలను ఇచ్చేవారు. వాటితో పాటు చాలా వినయంను, విధేయతను కూడ ప్రదర్శించేవారు. అల్లాహ్ తాలా వారిని కరుణించుగాకా!, వారిని తన అభయంలోకి తీసుకొనుగాకా!, వారి తల్లి దండ్రులకు సహానంను, ఓర్పును ప్రసాదించుగాకా!. వారి పిల్లలను స్వయముగా సంరక్షించుగాకా!, వారి సత్కార్యములను కొనసాగించు భాగ్యము వారి కుటుంబ సభ్యులకు అనుగ్రహించుగాకా!.

మూడవ ప్రస్తావన ముకర్రం మలిక్ తబస్సుం మఖ్సూద్ కెనడా గారిది. వీరు కొన్ని రోజుల క్రితం మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వీరి తండ్రి గారు మలిక్ మఖ్సూద్ అహ్మద్ గారు 28 మే 2010వ తేదిన దారుల్ జికర్ లాహొర్‌లో జరిగిన దాడిలో అమరులైనారు. వీరి తండ్రిగారైన మలిక్ మఖ్సూద్ అహ్మద్ అమరులు గారి తల్లిగారి తండ్రి హజ్రత్ మలిక్ అలీ భక్ష్ బూపాల్ గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరులు. వీరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి లెక్చర్ సియాల్కోట్ ప్రసంగాన్ని విని బైఅత్ చేశారు. మలిక్ తబస్సుం మఖ్సూద్ గారు 1991లో జీవితాన్ని అంకితం చేశారు. 2006లో నజారత్ ఉమూరే ఆమాలో వీరిని నియమించారు. అక్కడ వారు నాయిబ్ నాజిర్ ఉమూరే ఆమాగా సేవలందించారు. మరల 2011లో తహ్‌రీకే జదీద్ న్యాయ సలహాధికారిగా నియమితులైనారు. ఆ తరువాత వీరు నా అనుమతితో అమరులైన వారి కుటుంబసభ్యులతో కెనడాకు వెళ్ళిపోయారు. ముందుగా వెళ్ళుటకు సిద్ధముగా లేకుండెను. కాని నేను చెప్పడం వలన వెళ్ళిపోయారు. కెనడాలో కూడ వారు ఉమూరే ఆమా మరియు జయిదాద్ శాఖలలో సేవలందించు భాగ్యాన్ని పొందారు. ఆ తరువాత నాజిం దారుల్ ఖజాగా కూడ సేవలందించు భాగ్యమును పొందారు. మృతుడు నమాజ్ మరియు ఉపవాసాలను క్రమం తప్పకుండా పాటించేవారు. క్రమం తప్పకుండా తహాజ్జుద్ సల్పేవారు. పవిత్ర ఖుర్ఆన్‌తో చాలా గొప్ప అనుబంధాన్ని కల్గియుండేవారు. ఖిలాఫత్ పట్ల ప్రేమాభిమానాలను కల్గిఉండేవారు. వర్తమాన ఖలీఫా గారి పిలుపుకు ఎల్లప్పుడు లబ్బేక్ అనేవారు. చాలా పుణ్యగుణం, సానుభూతి గల వ్యక్తి. (6వపేజిలో చదువుము)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz